నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 21-6-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2011 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి:26 | సంచిక: 281 | పేజీలు:4 | వెల: రూ.1/-

రూ.50వేల కోట్లతో 'గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్'

బీహార్ , జూన్ 20: కరోనా లాక్‌డౌన్‌తో ఉపాధి కోల్పోయి స్వగ్రామాలకు చేరుకున్న వలస కార్మికులకు ఉపాధి కల్పించేందుకుప్రధాని మోదీ సరికొత్త పథకాన్ని ప్రకటించారు. బీహార్ రాష్ట్రంలోని కజారియా జిల్లా తెలిహర్ గ్రామంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి సుశీల్‌కుమార్ మోడీ సమక్షంలో గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్ (జీకేఆర్ఏ) పథకాన్ని ప్రారంభించి రూ.50వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలు కరోనాపై అద్భుతంగా పోరాడుతున్నారని, వీరి పోరాట మార్గం నగర ప్రజలకు పాఠం కావాలన్నారు. ఎవరు మీ పనిని అంగీకరించినా.. అంగీకరించకపోయినా కరోనాపై పోరాటంలో మీ సహకారాన్ని అభినందిస్తున్నానన్నారు. 'మీరు ఇంటి వద్ద పని చేసుకోవాలన్నదే మా ప్రయత్నం. ఇప్పటి వరకు నగరాలను అభివృద్ధి చేశారు. ఇప్పుడు మీ గ్రామాలకు సహాయపడే సమయం వచ్చింది. ఇంటర్ నెట్ స్పీడుతో పనివేగాన్ని పెంచండి. ఫైబర్ కేబుల్ వేసే బాధ్యత మేము తీసుకుంటాం' అని కార్మికులనుద్దేశించి ప్రధాని అన్నారు.

నేడు సంపూర్ణ సూర్యగ్రహణం

జ్వాలావలయ రూపంలో కనువిందు
ఉదయం 9.56 నుంచి మధ్యాహ్నం 2.29 గంటల వరకు..

న్యూఢిల్లీ,జూన్20(ఆర్ఎన్ఎ): ఈ దశాబ్దంలో మొట్టమొదటిసారిగా కంటికి కనిపించే జ్వాలావలయ (రింగ్ ఆఫ్ ఫైర్) సూర్యగ్రహణం ఏర్పడనుంది. 'తిప్రాద రాహుగ్రస్త' సూర్యగ్రహణం ఆదివారం ఏర్పడ నుంది. మృగశిర, ఆరుద్ర నక్షత్రాల కలయిక తో.. సింహ, కన్య లగ్నంలో ఉదయం 10:18 గంటలకు గ్రహణం ప్రారంభమై మధ్యాహ్నం 1:49 గంటలకు ముగుస్తుంది. ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో మాత్రమే ఇది సంపూర్ణంగా కనిపించనున్న దని, తక్కిన భారతదేశంలో పాక్షికంగానే దర్శనమివ్వనుందని ప్లానెటరీ సొసైటీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉదయం 9.16 గంటల నుంచి సూర్యగ్రహ ణం మొదలవుతుందని పేర్కొంది. మధ్యాహ్నం 12.10 గంటల సమయంలో ఇది బాగా కనిపిస్తుందని తెలిపింది. భారత్‌లో ఉదయం 9.56 గంటలకు మొదలై మధ్యాహ్నం 2.29 గంటలకు ముగుస్తుందని వెల్లడించి ంది. పశ్చిమ, దక్షిణ ప్రాంతాలు మినహా తక్కిన ఆఫ్రికా, ఆగ్నేయ యూరప్, మధ్యప్రాచ్యం, ఉత్తర తూర్పు రష్యా మినహా ఆసియా, ఇండొనేషియా తదితర ప్రాంతాల్లో సూర్యగ్రహణం కనిపిస్తుందని వివరించింది. కాంగోలో మొదలై.. భారత్‌లో సూరత్‌గఢ్(రాజస్థాన్), సిర్సా, కురుక్షేత్ర(హర్యానా), డెహ్రాడూన్, చమోలీ, జోషిమఠ్ (ఉత్తరాఖండ్) గుండా సాగనుంది. అనంతరం చైనా, తైవాన్ గుండా సాగి పసిఫిక్ మహాసముద్రం వద్ద ముగియనుంది. చంద్రుడు సూర్యుడిని పూర్తిగా కాకుండా 99శాతం ఉపరితలాన్ని మాత్రమే కప్పేయడంతో రింగ్ ఆఫ్ ఫైర్ ఏర్పడనుంది. మన హైదరాబాద్‌లో పాక్షిక సూర్యగ్రహణం మాత్రమే కనిపిస్తుంది. గ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం వరకు రాష్ట్రంలోని ఆలయాలన్నీ మూసివేయనున్నారు. యాదాద్రిలో శనివారం రాత్రి ఆరగింపు సేవ తర్వాత లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని మూసివేస్తారు. గ్రహణం అనంతరం అంటే ఆదివారం మధ్యాహ్నం 3గంటలకు ఆలయాన్ని తెరుస్తారు. సంప్రోక్షణ, ఆరాధన తర్వాత సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తారు. భద్రాద్రి, వేము లవాడ, బాసర సరస్వతి, కొమురవెల్లి మల్లన్న ఇలా మిగతా ఆలయాల్లోనూ దాదాపుగా ఇదే తరహా విధానం కొనసాగించనున్నారు. సూర్యగ్రహణం సందర్భంగా మెదక్ జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గామాత ఆలయంలో భక్తులకు దర్శనాన్ని నిలిపివేస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి సార శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. సూర్యగ్రహణంతో నిత్య పూజల్లో మార్పుల దృష్ట్యా భక్తులకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

ఇంటర్‌లో తప్పినందుకు ఆత్మహత్యలు

ఒకేరోజు ఐదుగురు విద్యార్థుల బలవన్మరణం

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): వివిధ కారణాలతో ఇంటర్‌లో ఫెయిలయిన విద్యార్థులు కొందరు ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్నారు. తక్కువ మార్కులు, ఫెయిల్ కావడాన్ని తట్టుకోలేక ఐదుగురు ఇంటర్ విద్యార్థులు శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, వికారాబాద్, సిద్దిపేట జిల్లాల్లో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన సుధాకర్, రాజేశ్వరి కుమార్తె సోని (16) వనపర్తిలోని స్కాలర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. గురువారం వెలువడిన ఫలితాల్లో మొదటి సంవత్సరం 314 మార్కులు వచ్చాయి. దీంతో తక్కువ మార్కులు వచ్చాయని తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె.. పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. అలాగే.. మహబూబాబాద్ జిల్లా గూడూరులోని చెంద్రుగూడెంకు చెందిన సోలం జంపయ్య, నాగమణి దంపతుల దత్తత కూతురు సోలం సరయు (16) నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లిలోని గిరిజన గురుకుల ఆశ్రమ కళాశాలలో చదువుతోంది. ఈమె మూడు సబ్జెక్టుల్లో తప్పినట్లు తెలిసింది. తీవ్ర మనస్తాపానికి గురైన సరయు.. శుక్రవారం ఉదయం వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని భజ్యానాయక్ తండాకు చెందిన విస్లావత్ హన్మంతు, సక్రిబాయిల కూతురు నిఖిత (18) ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఫెయిల్ అయింది. దీంతో రాత్రి ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని క్యాసారం గ్రామానికి చెందిన అగుళ్ల సాయిలు, మంగ దంపతుల కూతురు శ్రావణి (17) ఫెయిల్ అయినందుకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. అలాగే. గజ్వేల్ పట్టణానికి చెందిన బద్రీనాథ్ అలియాస్ అభి (17) ఇంటర్‌లో ఫెయిలయ్యాడు. ఇది తట్టుకోలేక శుక్రవారం రాత్రి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఫెయిలయిన వారు ఎలాంటి ఘాతుకాలకు పాల్పడవద్దని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు. అలాగే కౌన్సిలర్లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయినా విద్యార్థులు ఆవేవాలతో ఆత్మహత్యలకు పాల్పడడం కలచి వేస్తోంది.

వలస కూలీలకు స్వస్థలాల్లోనే పనులు

గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్ ద్వారా ఉపాధి
50కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం
లాంఛనంగా ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,జూన్20(ఆర్ఎన్ఎ): వలస కూలీల కోసం గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ అభియాన్ పథకాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. బీహార్‌లోని కగరియా జిల్లాలో ఉన్న తెలిహర్ గ్రామం నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకంతో 125 రోజుల ఉపాధి కల్పించనున్నారు. ఆరు రాష్ట్రాలకు చెందిన 116 జిల్లాల్లో ఈ పథకం ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారు. ఇందుకోసం 50వేల కోట్లు కేటాయించారు. కరోనా వైరస్‌తో ఏర్పడిన లాక్‌డౌన్ వల్ల తమ స్వస్థలాలకు వచ్చిన వలస కూలీల కోసం ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రధాని మోదీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాల్వన్ లోయలో ప్రాణత్యాగం చేసిన జవాన్లకు.. ప్రమాణాలు చేస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. సైనికుల వెంట దేశ ప్రజలు ఉన్నారన్నారు. బీహార్ రెజిమెంట్ పట్ల గర్వంగా ఉందన్నారు. కరోనా సమయంలో ప్రజలంతా తమ స్వగ్రామాలకు తరలి వచ్చారని వారికి ఉపయుక్తంగా ఉన్నచోటే పని కల్పించాలని నిర్ణయించామని అన్నారు. అలాగే వారి సహనానికి అభినందనలు తెలిపారు. వారికి పనిద్వారా ఉపాధి కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కరోనా జాగ్రత్తలు విస్మరించ రాదని, మాస్కుఉల తప్పకుండా ధరించాలని మరోమారు ప్రధాని మోదీ సూచించారు. అలాగే భౌతికదూరం పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. లాక్‌డౌన్ సమయంలో స్వంత గ్రామాలకు వచ్చిన వలస కూలీలు తమ స్వస్థలాల్లోనే ఉండాలని నిర్ణయించుకున్నట్లు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తెలిపారు. అయితే అలాంటి కూలీలకు ఈ పథకం ఎంతో ఉపకరిస్తుందని ఆయన అన్నారు. వలస కార్మికుల సంక్షేమం కోసం గరీబ్ కల్యాణ్ రోజ్‌గార్ పథకాన్ని ప్రారంభించిన మోదీని నితీశ్ మెచ్చుకున్నారు. 125 రోజుల పనిదినాల్లో.. 25 రకాల ప్రజాపనులను చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ తెలిపారు. కోవిడ్19 వల్ల స్వంత ప్రదేశాలకు తిరిగి వచ్చిన వలస కూలీలకు ఈ పథకం కింద అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. 20 లక్షల కోట్ల ఆత్మ నిర్భర్ భారత్ ప్యాకేజీ ప్రధాని ప్రకటించారని, ఆ ప్యాకేజీతో ఆర్థిక అభివృద్ధి మాత్రమే కాదు అని, వ్యవసాయం, గ్రామాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తోమర్ తెలిపారు. వివిధ రాష్ట్రాల్లో వలస కూలీలుగా పనిచేసి.. తిరిగి స్వంత రాష్ట్రానికి చేరుకున్న కొంత మంది కూలీలు ప్రధాని మోదీతో వీడియోకాన్ఫరెన్స్‌లో తమ అనుభవాలను పంచుకున్నారు.

గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని ప్రారంభించి సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న ప్రధాని మోడీ

రైతులకు నాణ్యమైన సోయా విత్తన సరఫరా

విత్తన కొరతతో కొంత ఇబ్బంది
వ్యయసాయ శాఖ కార్యదర్శి జనార్దన్

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): తెలంగాణలో రైతులకు నాణ్యమైన సోయా విత్తన లభ్యతను దృష్టిలో పెట్టుకుని ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలనే సేకరించాలని వ్యవసాయశాఖ ముఖ్యకార్యదర్శి జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈసంవత్సరం మార్చి నెలలోనే విత్తన టెండర్లను పిలిచినట్టు ఆయన తెలిపారు. అయితే రైతులకు నాణ్యమైన సోయా చిక్కుడు విత్తనాలను సరఫరా చేయాలనే ఉద్దేశంతో ప్రొక్యూర్‌మెంట్‌లో ప్రభుత్వం కొన్ని నాణ్యతపరమైన నిబంధనలను అమలు చేస్తోందన్నారు. ఈమేరకు శనివారం ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో ఏర్పడిన విత్తన కొరతతో మన రాష్ట్రానికి సరిపడా విత్తనాలు సరఫరా చేయడానికి విత్తనోత్పత్తి దారులు ముందుకు రావడం లేదన్నారు. గత సంవత్సరం సోయా చిక్కుడు విత్తనోత్పత్తి చే పట్టే సమయంలో, విత్తన పంట కోత సమయంలో విత్తనోత్పత్తి రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్‌లలో అకాల వర్షాఆలు , ఇతరత్రా కారణాల వల్ల విత్తనపంట దెబ్బతిని, నాణ్యత కోల్పోవడం వల్ల విత్తనోత్పత్తి సంస్థలు ఎక్కువ సరఫరా చేయలేకపోయాయని అన్నారు. తెలంగాణ విత్తన ధృవీకరణ సంస్థ కూడా సోయాచిక్కుడు విత్తన నాణ్యతను దృష్టిలో పెట్టుకుని 12వేల క్వింటాళ్ల సోయా చిక్కుడు విత్తనాలను మాత్రమే ధృవీకరించిందన్నారు. వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాల పరిశోధన స్థానాలు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లోఉత్పత్తి అయిన సోయా చిక్కుడు విత్తనాలుకూడా మొలక శాతం సరిగ్గాలేక విత్తన సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. సోయా చిక్కుడు విత్తన సరఫరాలో వివిధ రాష్ట్రాల్లో ఉత్పన్నమవుతున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని భారత వ్యవసాయశాఖ జాయింట్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రైతులకు నాణ్యమైన చిక్కుడు విత్తనాల సరఫరా చేసే విషయంపై సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు.

దేశంలో వేగంగా విస్తరిస్తున్న కరోనా

దేశవ్యాప్తంగా కొత్తగా 14,516 కేసులు నమోదు
నాలుగు లక్షలకు చేరువలో కేసుల సంఖ్య

న్యూఢిల్లీ,జూన్20(ఆర్ఎన్ఎ): దేశవ్యాప్తంగా కరోనా విజృంభణ తీవ్ర రూపం దాలుస్తోంది. కొత్త కేసుల సంఖ్య రోజుంరోజుకీ రికార్డు స్థాయిలో నమోదవుతోంది. కొత్తగా కేసుల సంఖ్యపెరగడం ఆందోళన కలిగిస్తోంది. గత 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 14,516 కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకు ఒక్కరోజు వ్యవధిలో రికార్డయిన కేసుల్లో ఇదే అత్యధికం. దీంతో మొత్తం కేసుల సంఖ్య 3,95,048కు పెరిగింది. వీరిలో 1,68,269 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండగా.. 2,13,830 మంది కోలుకున్నారు.

కొత్తగా 375 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా మృతిచెందిన వారి సంఖ్య 12,948కి పెరిగింది. వరుసగా తొమ్మిదో రోజు కూడా పదివేలకుపైగా కేసులు నమోదయ్యాయి. 24 గంటల్లో 14,516 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. 375 మంది ప్రాణాలు కోల్పోయారని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ శనివారం ఉదయం విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొంది. దీంతో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కేసులు 3,95,048కు, మృతుల సంఖ్య 12,948కు చేరుకుంది. తాజా పరిస్థితులను అంచనా వేస్తే మరికొన్ని గంటల్లోనే దేశంలో కరోనా కేసుల సంఖ్య నాలుగు లక్షలకు చేరనుంది. దేశంలో తొలి కరోనా కేసు నమోదనప్పటి నుంచి ఈ స్థాయిలో కేసులు నమోదుకావడం ఇదే ప్రథమం. ఇక కరోనా నుంచి కోలుకుంటున్న వారి సంఖ్య పెరుగుతుండటం కాస్త ఊరటనిస్తోంది. గడిచిన 24 గంటల్లో 9 వేలకు మందికి పైగా ఈ మహమ్మారి నుంచి పూర్తిగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ఇప్పటివరకు కరోనా నుంచి 2,13,831 మంది పూర్తిగా కోలుకోగా, 1,68,269 మంది చికిత్స పొందుతున్నారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక కరోనా కేసులు నమోదైన దేశాల్లో అమెరికా, బ్రెజిల్, రష్యా తర్వాత భారత్ ఉంది.

అత్యంత వేగంగా విస్తరిస్తోన్న కరోనా మహమ్మారి

ప్రపంచం మొత్తం పెనుప్రమాదకర దశలో ఉంది
ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిక

జెనీవా,జూన్20(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ మహమ్మారి అత్యంత వేగంగా విస్తరిస్తోందని, ప్రస్తుతం ప్రపంచం మొత్తం పెను ప్రమాదకర దశలో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) హెచ్చరించింది. గురువారం ఒక్కరోజే 1,50,000 కరోనా వైరస్ పాజిటివ్ కేసులు నమోదుకావటం, అందులో సగానికి పైగా అమెరికాలోనివి కావటంపై డబ్ల్యూహెచ్ఓ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ గేబ్రియేసస్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం డబ్ల్యూహెచ్ఓ ప్రధాన కార్యాలయంలో ప్రపంచవ్యాప్త కరోనా పరిస్థితులపై ఆయన మాట్లాడారు. వైరస్ అత్యంత వేగంగా వ్యాప్తి చెందుతోందని తెలిపారు. కరోనా వ్యాక్సిన్‌ను కనిపెట్టడం అసాధ్యం కానప్పటికి అదో కష్టతరమైన ప్రయాణమని అన్నారు. అవసరమైన విధంగా లాక్‌డౌన్‌ను ఉపయోగించుకోవాలని, క్రమంగా.. ఎప్పటికప్పుడు కరోనా వివరాలను సేకరిస్తూ ఉండాలన్నారు. వైరస్ వ్యాప్తి అవకాశాలను గుర్తించకపోతే అది విపరీతంగా పెరుగుతుందని చెప్పారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా ఇప్పటి వరకు 87లక్షలకు పైగా కరోనా కేసులు నమోదవ్వగా, 4,62,525 మంది మృత్యువాత పడ్డారు. లాక్‌డౌన్‌తో ప్రజలు విసుగెత్తిపో యారని.. దీంతో కరోనా సంక్షోభం కొత్త ప్రమాదకర దశలోకి అడుగు పెట్టిందని డబ్ల్యూహెచ్ఓ హెచ్చరించింది. 'ప్రస్తుతం ప్రపంచం కొత్త ప్రమాదకర దశలోకి అడుగుపెట్టింది. లాక్‌డౌన్ కారణంగా ఇళ్లకే పరిమితమైన ప్రజల విసిగెత్తిపోయారు. అయితే వైరస్ ఇప్పటికీ వేగంగా వ్యాప్తిస్తోంది' అని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ ట్రెడ్రోస్ వ్యాఖ్యానించారు. లాక్ డౌన్‌ల కారణంగా ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన నష్టం జరుగుతున్నప్పటికీ ఈ మహమ్మారి వల్ల ఇప్పటికీ పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన హెచ్చరించారు. వ్యాక్సిన్ అందుబాటులోకి రావడానికి మరి కొన్ని నెలల పట్టే అవకాశం ఉన్నందుకు డబ్ల్యూహెచ్ఓ హెచ్చరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇప్పటి వరకూ ప్రపంచంలో దాదాపు 4.5 లక్షల మంది కరోనాకు బలైపోయిన విషయం తెలిసిందే. మొత్తం 80.5 లక్షల మంది ఈ వ్యాధికి సోకినట్టు తాజాగా లెక్కలు చెబుతున్నాయి.

ఎమ్మెల్యే రాజాసింగ్ డ్రైవర్‌కు కరోనా

-ట్విట్టర్‌లో పేర్కొన్న సింగ్

హైదరాబాద్,జూన్20 (ఆర్ఎన్ఎ):తెలంగాణలో కరోనా కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. సాధారణ ప్రజలతో పాటు ప్రజాప్రతినిధులను సైతం కరోనా వణికిస్తోంది. ఇప్పటికే అధికార పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కరోనాతో ఆస్పత్రిలో చేరారు. కాగా తాజాగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు కూడా కరోనా భయం పట్టుకుంది. రాజాసింగ్ డ్రైవర్‌కు కరోనా పాజిటివ్ వచ్చినట్టు ఆయన ట్విట్టర్ లో పేర్కొన్నారు. గన్‌మెన్‌కు శుక్రవారం నాడు కరోనా సోకినట్టు తేలిందని, దీంతో తాను కూడా కరోనా టెస్ట్ చేయించుకున్నానని రాజాసింగ్ వెల్లడించారు. రాజాసింగ్‌తో పాటు ఆయన కుటుంబీకులు, సన్నిహిత కార్యకర్తలు కూడా టెస్ట్ చేయించుకున్నామని తెలిపారు. టెస్ట్ లకు సంబందించిన రిపోర్ట్‌లు రెండు రోజుల్లో రావచ్చునని తెలిపారు. శరీరంలోని వ్యాధి నిరోధక శక్తిని పెంచుకునేందుకు ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, ఆయుష్ మంత్రాలయ గైడ్ లైన్స్ పాటించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను వ్యాయామం చేస్తున్న ఓ వీడియోను కూడా ఆయన పోస్ట్ చేశారు.

సరిహద్దు రక్షణకు వాయుసేన సిద్ధం

హకీంపేట భారత వాయుసేన అకాడమీలో పాసింగ్ ఔట్ పరేడ్
గౌరవ వందనం స్వీకరించిన వాయుసేన చీఫ్ ఆర్‌కేఎస్ భదౌరియా

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): మన భూభాగాన్ని రక్షించుకునేందుకు గాల్వన్ లోయలో మన సైనికులు అత్యంత సాహాసాన్ని ప్రదర్శించినట్లు భారత వాయుసేన చీఫ్ ఆర్‌కేఎస్ భదౌరియా చెప్పారు. అమరులైన కల్నల్ సంతోష్ బాబు, ఇతర సైనికులకు నివాళి అర్పించారు. సరిహద్దుల్లో రక్షణకు వాయుసేన ఎల్లవేళలా సఇద్దంగా ఉంటుందని ప్రకటించారు. గాల్వన్ లోయలో కల్నల్ సంతోష్ సహా అమరులరులైన భద్రతా బలగాలు అత్యంత సామసం ప్రదర్శించారని అన్నారు. హకీంపేటలో ఉన్న భారత వాయుసేన అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పాసింగ్ ఔట్ పరేడ్ జరిగింది. ఈ వేడుకలో భారత వాయుసేన చీఫ్ ఆర్‌కేఎస్ భదౌరియా పాల్గొన్నారు. ఐఏఎఫ్ చీఫ్ సమక్షంలో.. హకీంపేట్ వాయుదళం విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భదౌరియా మాట్లాడుతూ.. సైనిక చర్చల్లో కుదుర్చుకున్న ఒప్పందాలను చైనా సైనికులు ఉల్లంఘించారని, ఆ దేశ చర్య వల్ల మన సైనికులు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందన్నారు. వాస్తవాధీన రేఖ వెంట ప్రస్తుత పరిస్థితిని శాంతియుతంగానే పరిష్కరించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు వాయుసేన చీఫ్ తెలిపారు. దేశ భద్రతా దృష్ట్యా.. మన త్రివిధదళాలు నిత్యం అప్రమత్తంగానే ఉన్నాయన్నారు. లడఖ్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద జరిగిన ఘర్షణ.. అది మనల్ని నిత్యం అప్రమత్తుల్ని చేస్తుందన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితి ఎదురైనా.. దాన్ని ఎదుర్కొనేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నట్లు ఎయిర్ చీఫ్ మార్షల్ తెలిపారు. గాల్వన్ లోయలో వీరమరణం పొందిన సైనికుల త్యాగాలను వృధా పోనివ్వమని, సరైన సమయంలో సరైన బదులిస్తామని దేశ ప్రజలకు భదౌరియా హామీ ఇచ్చారు.

తెలంగాణ పోలీస్ శాఖలో కరోనా కలకలం

హోం క్వారంటైన్‌లో పలువురు అధికారులు
డీజీపీ కార్యాలయంలో ఉద్యోగికి కరోనా పాజిటివ్

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): తెలంగాణ పోలీసు విభాగంలో ఇప్పటి వరకు కింది స్థాయి సిబ్బందినే చుట్టేస్తున్న కరోనా వైరస్ ఉన్నతాధికారులకూ వ్యాపిస్తోంది. ఇప్పటికే ఓ ఐపీఎస్ అధికారి వైరస్ బారినపడగా తాజాగా మరో ఇద్దరు ఐపీఎస్‌లకు పాజిటివ్ వచ్చింది. వీరు నగరం కేంద్రంగా పని చేస్తున్న వారే కావడం గమనార్హం. ఈ పరిణామంతో ఆయా అధికారుల వద్ద పని చేసిన, చేస్తున్న గన్‌మెన్‌లు, సిబ్బందిని క్వారంటైన్‌కు తరలించారు. అలాగే మహిళా ఐపీఎస్ ఉన్నతాధికారి కూడా కరోనా బారినపడ్డారు. మరోవైపు డీజీపీ కార్యాలయంలో సైతం ఉద్యోగికి కరోనా సోకింది. తన వద్ద పనిచేసే సహాయకుడికి కూడా పాజిటివ్ రావడంతో అడిషనల్ డీజీ స్థాయి అధికారి ఒకరు హోం క్వారంటైన్‌లో ఉన్నారు. ఇక ఒక్క బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లోనే 20 కరోనా కేసులు నమోదు అయ్యాయి. అలాగే సుల్తాన్‌బజార్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లకు కరోనా పాజిటివ్ రావడంతో వారిని హోమ్ ఐసోలేషన్‌కు తరలించారు. ఇటీవల రికార్డు స్థాయిలో నమోదవుతున్న కరోనా కేసులు గ్రేటర్ వాసుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇక్కడ..అక్కడ..వీరు..వారు అనే తేడా లేకుండా నగరంలోని అన్ని ప్రాంతాల్లోనూ కరోనా కేసులు వెలుగు చూస్తుండటం ఆందోళన కలిగిస్తున్నది. గురువారం 302 పాజిటివ్ కేసులు నమోదు కాగా.. శుక్రవారం రికార్డు స్థాయిలో 329 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా గ్రేటర్‌లో ఈ నెలలో ఇప్పటి వరకు 3026 పాజిటివ్ కేసులు నమోదు కాగా, 116 మంది మృతి చెందడం ఆందోళన కలిగిస్తుంది. హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఇప్పటికే ఓ ఉద్యోగికి పాజిటివ్ రాగా...తాజాగా జిల్లా అధికారికి కూడా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు సమాచారం. మరోవైపు కోవిడ్ నోడల్ కేంద్రమైన సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సూపర్‌వైజర్ ఆస్పత్రి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. జనగాం జిల్లా, బచ్చన్నపేటకు చెందిన బాలరాజు (55) మల్లాపూర్‌లో ఉంటూ ఎజిల్ సెక్యూరిటీ సంస్థ తరుపున గాంధీ ఆస్పత్రిలో సెక్యూరిటీ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నాడు. నాలుగు రోజుల క్రితం అస్వస్థతకు గురైన బాలరాజు ఓ ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లగా కరోనా లక్షణాలు కనిపించడంతో గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేశారు. ఈనెల 17న రాత్రి ఆస్పత్రిలో చేరిన అతను ఐసీయులో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు.

జిల్లాను మళ్లీ అడవుల జిల్లాగా మార్చాలి

హరితహారంలో విరివిగా మొక్కలు నాటాలి
హరితహారంపై ములుగు కలెక్టరేట్‌లో మంత్రి సత్యవతి రాథోడ్ సమీక్ష

ములుగు,జూన్20(ఆర్ఎన్ఎ): ములుగు అడవిని ఏరియల్ వ్యూలో చూసినప్పుడు చాలావరకు చెట్లు లేకపోవడం తనకు బాధ కలిగించిందని, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. గతంలో దట్టమైన అటవీ ప్రాంతంగా ఉన్న ములుగును తిరిగి అడవిగా తీర్చిదిద్దాలన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టడం, హరితహారంపై శనివారం ఆమె కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అటవీ జిల్లాగా పేరొందిన ములుగులో అడవులను సంరక్షించుకోవాలని సూచించారు. ఖాళీ ప్రదేశాలను దట్టమైన అడవిగా మార్చేలా హరితహారంలో బ్లాక్ ఎ÷-లాంటేషన్ చేయాలన్నారు. అడవులను పెంచి మంచి వాతావరణం కల్పించడమే భావితరాలకు మనమిచ్చే గొప్

రాహుల్ అవగాహనా రాహిత్యం

నేటినిజం
ఆదివారం 21-6-2020

ఊరందరిదీ ఒక దారైతే ఉలిపకట్టెది మరో దారి అన్న సామెత..రాహుల్ గాంధీకి బాగా సరిపోతోంది. ఆయనకు దేశ సమస్యలపైనా, సరిహద్దులపైనా అవగాహన లేదన్నది బయటపడింది. సరిహద్దుల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా ఇప్పుడు బలగాలు బలంగా మొహరించాయి. కాశ్మీర్‌లో ఉగ్రమూకలను మన బలగాలు ఏరిపారేస్తున్నాయి. చైనాతో సరిహద్దల్లో గట్టిగా పోరాడుతున్నారు. చైనాకు ధీటుగా సామాధానం ఇస్తున్నాయి. ఎలాంటి బెదరింపులకు లొంగడం లేదు. అయినా మోడీ ప్రభుత్వం సరిహద్దులను చైనాకు ధారాదత్తం చేసిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు మొత్తం దేశప్రజలను అవమానపరిచేదిగా ఉంది. నిజానికి కాంగ్రెస్ పాలనలోనే దేశ సరిహద్దుల్లో రక్షణ లేకుండా పోయింది. ఏనాడు సరిహద్దులను పట్టించు కోలేదు. మోడీ ప్రధాని అయ్యాకనే సరిహద్దులకు బలమైన పునాది పడింది. నిజానికి సరిహద్దులకు సంబంధించి ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన అఖిలపక్షంలో అన్ని పార్టీలు మద్దతు తెలిపాయి. ప్రధాని తసీఉకునే నిర్ణయాలకు మద్దతు ప్రకటించాయి. కానీ 24 గంటలు కూడా గడవక ముందే రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఆయన అపరిపకవతను తెలియచేస్తున్నాయి. ప్రపంచం దష్ట÷-టిలో ఈ వ్యాఖ్యలు దేశానికి నష్టాన్ని చేస్తాయి తప్ప లాభం చేకూర్చవు. ముఖ్యంగా పొరుగు దేశాలతో సంబంధాలు క్షీణించినప్పుడు, అవి సైనిక ఘర్షణకు దారితీసే పరిస్థితులున్నప్పుడు అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతారు. ప్రధాని మోడీ కూడా అదేపనిచేశారు. జాతీయంగానే కాదు... అంతర్జాతీయ కోణంలో కూడా ఇలాంటి చర్చలు చాలా అవసరం. తాము నిర్ణయాత్మకంగా వ్యవహరించ బోతున్నామన్న స్పష్టమైన సందేశం ఘర్షణ పడే పొరుగు దేశానికి పంపడం ముఖ్యం. అఖిలపక్ష సమావేశంలో వ్యక్తమయ్యే అభిప్రాయాలు సమస్య తీవ్రతను ప్రపంచానికి చాటుతాయి. అవి నైతిక మద్దతిచ్చేందుకు దోహదపడతాయి. నిజానికి ఇప్పుడు దేశమంతా ఐక్యంగా సాగాలి. బధ్రతా బలగాలనకు నైతిక స్థయిర్యం అందించాలి. మీ వెనక మేమున్నామన్న భరోసా ఇవ్వాలి. దేశం యావత్తూ ఒక్కమాటపై సాగాలి. అప్పుడే సరిహద్దుల్లో బలగాలకు కూడా నైతిక స్థయిర్యం వస్తుంది. అయితే అందుకు భిన్నంగా రాహుల్ వ్యాఖ్యలు చేస్తున్నారు. గాల్వాన్ ఘటన జరిగినప్పటి నుంచీ అలాగే చేస్తున్నారు. కరోనా సమయంలోనూ ఇలాంటి విమర్శలే చేస్తూ వచ్చారు. తాజాగా గాల్వాన్ ఘటన సమయంలో సైనికుల వద్ద ఆయుధాలు ఎందుకు లేవని ప్రశ్నించిన రాహుల్.. తాజాగా ప్రధాని మోదీపై మరో సంచలన ఆరోపణ చేశారు. ప్రధాని మోదీ భారత్ భూభాగాన్ని చైనా యద్ధోన్మాదానికి వదులుకున్నారంటూ విమర్శలు చేశారు. ఒకవేళ ఆ భూభాగం చైనాదే అయితే భారత్ సైనికులు ఎందుకు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని రాహుల్ గాంధీ ట్వీటర్ వేదికగా ప్రశ్నలు సంధించారు. అసలు సైనికులు ఏ ప్రాంతంలో ప్రాణాలు కోల్పోయారు చెప్పాలని కేంద్రాన్ని నిలదీసారు. భారత్ భూభాగంలోకి ఎవరూ చొచ్చుకురాలేదని, మన ప్రాంతాల్ని అక్రమించుకోలేదంటూ ప్రధాని అఖిల పక్ష సమావేశంలో ప్రకటించిన నేపథ్యంలో రాహుల్ ఈ ప్రశ్నలను సంధించారు. లద్దాఖ్‌లోని గాల్వాన్ లోయలో వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) వద్ద మన భూభాగంలోకి చొచ్చుకొచ్చి 20మంది జవాన్ల ఉసురు తీసిన చైనా కుతంత్రంపై శుక్రవారం కేంద్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అందులో విలువైన సూచనల్ని స్వీకరించడం, వాస్తవ పరిస్థితిపై అందరికీ అవగాహన కలిగించడం ప్రభుత్వం చేసే పని. అంతర్జాతీయ సమస్యలు ఉత్పతన్నమైనప్పుడు, లేదా యుద్ధ సమయాల్లో ప్రధానమైన నిర్ణయాలు ఏకపక్షంగా కాకుండా, ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించడం ఆనవాయితీగా వస్తోంది. కల్నల్ సంతోష్ బాబుతో సహా 20మంది జవాన్లను అయిదు రోజులక్రితం చైనా సైనికులు అత్యంత దారుణంగా రాళ్లతో, ఇనుప రాడ్లతో కొట్టి చంపారు. మరో పది మంది జవాన్లను అపహ రించుకుపోయారు. చర్చల తర్వాత విడుదల చేశారు. ఎప్పటినుంచో మన అధీనంలోవుంటున్న గాల్వాన్ లోయ నుంచి వెనక్కు వెళ్లాలని, ఈ విషయంలో అంతక్రితం కుదిరిన ఉమ్మడి అవగాహనను గౌరవించాలని కోరినందుకు వారు విరుచుకుపడ్డారు. చైనా సైనికులతో జరిగిన ఘర్షణలు వెంటనే సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలోకి వచ్చాయి. అసలు అక్కడ పరిస్థితి ఎలా ఉన్నదీ..మన సైనికులు చైనా బలగాలను ఎలా నిరోధించిందీ కళ్లకు కనిపించేలా తెలిసాయి. బహుశా రాహుల్ గాందీ కూడా వీటిని చూసి ఉంటారు. అయినా ఆయన అనవసర, అసందర్భం వ్యాఖ్యలు చేసి తన అసమర్థతను చాటుకున్నారు. చైనా సైనికులతో సమావేశానికెళ్లే మన జవాన్లు నిరాయుధంగా ఎందుకెళ్లవలసి వచ్చిందని ప్రశ్నించారు. అందుకు 1996, 2005 సంవత్సరాల్లో ఇరు దేశాల మధ్యా కుదిరిన ఒప్పందాలు కారణమన్నది విదేశాంగమంత్రి జైశంకర్ జవాబు ఇచ్చారు. ఒప్పందం మేరకు ఎల్ఏసీకి రెండు కిలోమీటర్ల లోపులో కాల్పులు జరపకూడదని, పేలుడు పదార్థాలు, ప్రమాదకరమైన రసాయనాలు వినియోగిం చకూడదన్నవి షరతులు. ఉపయోగించాల్సిన పరిస్థితి వుంటే అయిదు రోజుల ముందు చెప్పాలని కూడా ఆ ఒప్పందాల్లో వుంది. ఇవన్నీ గతంలో ఏలుబడిలో ఉన్న రాహుల్‌కు తెలియనివి కావు. మారణాయుధాలు వినియోగించ కూడదు కాబట్టి కర్రలతో, ఇనుపరాడ్లతో, రాళ్లతో ఏమైనా చేయొచ్చని అది భావించినట్టుంది. ఇలాంటి కుతంత్రాన్నే మన జవాన్లు కూడా అనుసరిస్తే పరిస్థితి వేరుగా వుండేది. ఇకనుంచయినా అంతర్జాతీయ అంవాలపై అందులో సరిహద్దు సమస్యలపై స్పందించేప్పుడు తాను వేరు..పాలకులు వేరు..దేశం వేరు అన్న స్పృహ నుంచి రాహుల్ బయటకు రావాలి. గాల్వాన్ లోయ వద్ద ఇప్పుడు జరిగిన పరిణామాల్లో అంతర్జాతీయంగా ప్రతిష్ట కోల్పోయింది చైనాయే. ఎల్ఏసీ పొడవునా వున్న దాదాపు 23 సమస్యాత్మక ప్రాంతాల్లో గాల్వాన్ ఎప్పుడూ లేదని ప్రపంచ దేశాలు గుర్తించాయి. చైనా ఎత్తుగడల్లోని ఆంతర్యాన్ని గ్రహించాయి.రాహుల్ కూడా దీనిని గుర్తించి ఉంటే మంచిది. లేకుంటే ఇలాంటి నేత ఉన్నందుకు కాంగ్రెస్ సిగ్గుపడాల్సి ఉంటుంది.

తమిళ గాయకుడు రాఘవన్ కన్నుమూత

చెన్నై,జూన్20(ఆర్ఎన్ఎ): ప్రముఖ తమిళ గాయకుడు ఏఎల్. రాఘవన్ (87) కన్నుమూశారు. చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ గుండెపోటుతో మరణించారు. శుక్రవారం ఉదయం కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలిన ఆయనను భార్య ఎంఎన్ రాజం చెన్నైలోని రామచంద్ర ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని చెన్నైలోని రాయపేటలోని నివాసానికి తరలించారు. 1947లో గాయకుడిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన రాఘవన్ వేలాది పాటలు పాడారు. ఎందరో గొప్ప మ్యూజిక్ డైరెక్టర్స్ తో కలిసి పనిచేశారు. అందులో కేవీ మహదేవన్, ఎస్.ఎం.సుబ్బానాయుడు, ఘంటసాల, విశ్వనాథ్-రామ్మూర్తి, టీవీ రాజు, ఎస్‌పీ కోదండపాణిలాంటి లెజెండ్స్ ఉన్నారు. ప్రముఖ సింగర్స్.. ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, పి.సుశీల, జిక్కి, పి.లీలతోనూ కలిసి ఈయన చాలా పాటలు పాడారు.

అండమాన్ దీవులపై ప్రత్యేక భద్రత

కోల్‌కతా,జూన్20(ఆర్ఎన్ఎ): చైనా ఆగడాలు మరింతగా పెరిగిపోతున్న నేపథ్యంలో అండమాన్-నికోబార్ దీవుల భద్రతపై భారత రక్షణ సంస్థల ఉన్నతాధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఏసీపై కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య నిపుణులు అండమాన్-నికోబార్ దీవుల భద్రతపై దృష్టి సారిస్తున్నారు. అండమాన్, నికోబార్ దీవుల చుట్టుపక్కలున్న సముద్రతీర ప్రాంతాలలో భారత నావికా దళం మరింత అప్రమత్తమయ్యింది. ఎల్ఏసీలో దెబ్బతిన్న చైనా ఇతర మార్గాలలో భారత్‌కు హాని తలపెట్టే ప్రయత్నం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. కాగా చైనా గతంలో అనేక ద్వీపాలలో సైనిక స్థావరాలను ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఇటువంటి మరిన్ని ప్రాంతాలను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో భారత ప్రధాన భూభాగానికి 700 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న అండమాన్ నికోబార్‌పై మరింతగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని నావికాదళ అధికారులు చెబుతున్నారు.

చైనా వస్తువులను బహిష్కరించండి: శివరాజ్ సింగ్ పిలుపు

భోపాల్,జూన్20(ఆర్ఎన్ఎ): లఢఖ్‌లోని గల్వాన్ నదీ లోయలో భారత్-చైనా సైనికుల మధ్య చెలరేగిన ఘర్షణలపై దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘర్షణల్లో 20 మంది భారత జవాన్లు ప్రాణాలు కోల్పోవడాన్ని భారత సమాజం తట్టుకోలేకపోతున్నది. చైనాకు తగ్గిన బుద్ధి చెప్పాలని ఆగ్రహంతో ఉన్నది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చైనా తీరుపై మండిపడ్డారు. చైనాకు తగిన శాస్తి చేసి తీరాలన్నారు. సరిహద్దుల్లో చైనా సైన్యం చేసిన దారుణానికి భారత సేనలు సరైన సమాధానం చెబుతాయని శివరాజ్‌సింగ్ పేర్కొన్నారు. దేశ ప్రజలుగా మనం కూడా చైనాను ఆర్థికంగా దెబ్బ కొట్టాలని ఆయన మధ్యప్రదేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా నుంచి దిగుమతి చేసుకున్న ఉత్పత్తులన్నింటిన బహిష్కరిద్దామని ఆయన రాష్ట్ర ప్రజలను కోరారు.

రెవెన్యూ అధికారుల తీరుతో మనస్తాపం

-తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు ఆత్మహత్య

పెద్దపల్లి,జూన్20(ఆర్ఎన్ఎ): అధికారుల తీరుకు కలత చెందిన ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. కాల్వశ్రీరాంపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుటే రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మందల రాజిరెడ్డి అనే రైతు... కాల్వశ్రీరాంపూర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. తనకున్న ఎకరం 20 గుంటల భూమి అధికారులు తన పేరిట ఆన్‌లైన్ చేయడం లేదంటూ గత కొంతకాలంగా పోరాడుతున్నాడు. అయితే అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో విసుగెత్తి కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.. రైతు రాజిరెడ్డి సూసైడ్ నోట్ లో ఎమ్మార్వో వేణుగోపాల్, వీఆర్వోలు గురుమూర్తి, స్వామి ముగ్గురు వ్యక్తులే కారణం అని పేర్కొన్నారు.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. రైతు మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు మార్గదర్శకాలు

-రోజు విడిచి రోజు డ్యూటీలు చేయాలని ఆదేశాలు

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా కేసులు పెరుగుతుండటంతో ఉద్యోగులకు ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. సచివాలయంతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక మార్గదర్శకాలు విడుదల చేసింది. నాల్గో తరగతి సిబ్బంది, క్లర్క్‌కు రోజు విడిచి రోజు డ్యూటీలు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. అధికారులు ప్రత్యేక చాంబర్‌లో విధులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సెక్షన్ అధికారులు, అసిస్టెంట్ సెక్షన్ అధికారులు సహా.. ఉద్యోగులంతా అందుబాటులోఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు, సిబ్బందికి దీర్ఘకాలిక వ్యాధులు ఉంటే ఇంటి వద్దే ఉండాలని తెలిపింది. ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండా విజిటర్స్‌కు అనుమతించకూడదని ప్రభుత్వం తెలిపింది. లిఫ్ట్‌లో ఒకసారి ముగ్గురిని మాత్రమే అనుమతించాలని, ప్రతిరోజు ఆఫీసు పరిసరాల్లో శానిటైజ్ చేయాలని ఆదేశించింది. అన్ని సమయాల్లో భౌతికదూరం పాటించాలని, డ్రైవర్లు సంబంధిత కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, వీలైనంత తక్కువగా ఏసీలు వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించింది.

సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. ఈనెల 22నుంచి జూలై 4వ తేదీ వరకు ఇవి అమల్లో ఉండనున్నట్లు పేర్కొంది. ప్రభుత్వ కార్యాలయాల్లో రొటేషన్ విధానంలో 50శాతం మంది సిబ్బంది మాత్రమే పని చేయాలి. ప్రత్యేక చాంబర్లు ఉన్నవారు నిత్యం విధులకు హాజరుకావాలి. విధులకు రాని ఉద్యోగులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలి.

రైతులను ఇబ్బందిపెట్టిన మిల్లర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి

జగిత్యాల,జూన్20(ఆర్ఎన్ఎ): ఇటీవల పంట కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టిన మిల్లర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగిందని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. సమగ్ర వ్యవసాయ విధానంపై జిల్లా రైతులు స్వతహాగా తీర్మానించుకోవడం హర్షణీనీయమని మంత్రి అన్నారు. సీఎంపై అపారమైన నమ్మకంతోనే సూచించిన పంటలను రైతులు సాగుచేస్తున్నారన్నారు. అన్నదాతలకు ఉండాలనే అనేక కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. జగిత్యాల పద్మనాయక కల్యాణ మండపంలో శనివారం హరితహారం 6వ విడత సన్నాహక సదస్సు జరిగింది. సదస్సులో హరితహారం, ఫ్లలె-పట్టణ ప్రగతి, నూతన సమగ్ర వ్యవసాయ సాగు విధానంపై నేతలు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... హరిత తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 150 కోట్ల మొక్కలు నాటినట్లు తెలిపారు. పట్టణ, పల్లె ప్రగతి ద్వారా సీజనల్ వ్యాధులు దూరం అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఐకేపీ సెంటర్‌లో కొనుగోలు తర్వాత రైతుకు సంబంధం ఉండకుండా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు అదేవిధంగా మిల్లర్లకు, రైతుకు సంబంధం లేకుండా ఇక నుండి కొనుగోళ్లు చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల

రైతులకు అండగా ప్రభుత్వ కార్యక్రమాలు
హరితహారం సన్నాహక సదస్సులో మంత్రి కొప్పుల

రైతులను ఇబ్బంది పెట్టిన మిల్లర్ల లిస్ట్ తీసి బ్లాక్‌లో పెట్టాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. రైతుకోసం ప్రభుత్వం ఇంతచేసినా మిల్లర్ల దోపిడి దారుణమన్నారు. ఈసారి జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలో ధాన్యంఅదనంగా 2.10 లక్షల మెట్రిక్ టన్నులు రావటం రికార్డు అన్నారు. కాళేశ్వరం జలాల ఫలితమే అత్యధిక సాగు అని తెలిపారు. విద్యుత్, సాగునీరు అందుబాటుల ఉండడంతో పంటలు పెరిగాయిన, ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పీ ఛైర్‌పర్సన్ దావ వసంత సురేష్, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, విద్యాసాగర్, సుంకే రవిశంకర్, జిల్లా కలెక్టర్ రవి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కోస్గి మండల అభివృద్ధి పనులకు శ్రీకారం

నారాయణపేట,జూన్20(ఆర్ఎన్ఎ): అభివృద్ధి కార్యక్రామలు అన్ఇన జిల్లాలకు అందించి అమలు చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రజలకు పథకాలు చేరవేసి వారిని బలోపేతం చేస్తున్నామని అన్నారు. అన్ని ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలు అందాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. నారాయణపేట జిల్లా కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధి కోస్గి మున్సిపాలిటీలో మంత్రి వనివారం పర్యటించారు.

ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కోస్గిలో మోబైల్ స్ట్రీట్ టాయిలెట్‌ను మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా కోస్గి మండలంలోని నగసానిపల్లి గ్రామంలో రూ. 5 కోట్ల వ్యయంతో బీడీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మండలంలోని మల్‌రెడ్డిపల్లి గ్రామంలో రూ. 1.2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోస్గి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులకు ఫేస్ మాస్కులు, శానిటైజర్లను అందజేశారు. మహబూబ్‌నగర్ రూరల్ మండలంలోని పోతన్‌పల్లి గ్రామంలో ఓ వ్యక్తికి సీఎంఆర్ఎఫ్ కింద లక్ష రూపాయలను మంత్రి అందజేశారు

మానవత్వం చాటుకున్న ఎస్ఐ

ప్రాణాపాయంలో ఉన్న రైతును కాపాడిన పోలీస్
డిజిపి సహా పలువురి అభినందన

కరీంనగర్,జూన్20(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్‌లో జరిగిన ఓ సంఘటన పోలీసులు మానవతను చాటింది. ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తికి ఆ ప్రాంత ఎస్సై ప్రథమ చికిత్స చేయడమే కాక తన జీపులోనే ఆస్పత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. జిల్లాలోని సైదాపూర్ మండలం గణపూర్ గ్రామానికి చెందిన భాషావేని కిరణ్ అనే వ్యక్తి వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్ వేసుకుని పొలానికి వెళ్లాడు. పొలం దున్నుతుండగా.. ట్రాక్టర్ కాస్తా ఉల్టా అయ్యింది. ఇది గమనించిన ఇరుగుపొరుగు రైతులు వెంటనే అంబులెన్స్‌కు, పోలీసులకు సమాచారం అందించారు. అయితే సమయానికి అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో.. స్థానిక ఎస్ఐ ప్రశాంత్ రావు వెంటనే స్పందించి కిరణ్‌ను తన పోలీసు వాహనంలో ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో ప్రశాంత్ రావు.. కిరణ్ గుండెల మీద చేతులతో ఒత్తి ఊపిరితీసుకునేలా ప్రథమ చికిత్స చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఫసి అబీబ్ అనే వ్యక్తి ట్వీట్ చేయగా.. డీజీపీ మహేందర్ రెడ్డి తెలంగాణ డీజీపీ పోలీస్ ట్విట్టర్‌లో రీట్వీట్ చేశారు. అవసరమైన ప్రతి సమయంలో ఇలాంటి ఓ మంచి పోలీసు ఉంటాడంటూ ప్రశంసించారు. ప్రస్తుతం ఈ వీడియో వైరలవుతోంది. ప్రశాంత్ చూపిన మానవత్వాన్ని నెటిజనులు ప్రశంసిస్తున్నారు.

చైనాకు లొంగిపోయిన ప్రధాని మోడీ: రాహుల్

న్యూఢిల్లీ,జూన్20(ఆర్ఎన్ఎ): మన భూభాగంలోకి ఎవరూ రాలేదని, సరిహద్దు క్షేమమని, మన ఆర్మీ పోస్టులను ఎవరూ స్వాధీనం చేసుకోలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం జరిగిన అఖిలపక్ష భేటీలో పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ శనివారం ట్విటర్ వేదికగా ప్రధాని మోదీపై తీవ్ర విమర్శలు చేశారు. చైనా దురాక్రమణకు ప్రధాని మోదీ లొంగిపోయారంటూ విమర్శించారు. మన భూభాగాన్ని చైనాకు ప్రధాని మోదీ అప్పగించారని ఆరోపించారు.

చత్తీస్‌ఘడ్‌లో వరుస ఏనుగుల మరణాలు

-అధికారులపై బదిలీ వేటేసిన ప్రభుత్వం

రాయపూర్,జూన్20(ఆర్ఎన్ఎ): చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో 11 రోజుల్లో ఆరు ఏనుగులు మరణించిన ఘటనను తీవ్రంగా తీసుకున్న సర్కారు 9మంది అటవీశాఖ ఉన్నతాధికారులపై బదిలీవేటు వేసింది. బలరాంపూర్, ధర్మజాయ్ ఘడ్, సూరజ్‌పూర్, బలరాంపూర్,ధాంతరి, రాయగడ్ జిల్లాల్లోని అడవుల్లో కేవలం 11 రోజుల్లో ఆరు ఏనుగులు మరణించాయి. దీంతో ఆగ్రహించిన చత్తీస్‌ఘడ్ రాష్ట్ర సర్కారు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటరుతోపాటు 8మంది ఐఎఫ్ఎస్ అధికారులైన డీఎఫ్‌వోలపై బదిలీ వేటు వేసింది. ఏనుగుల మృతి విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అటవీశాఖ అధికారులను బదిలీ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఫారెస్ట్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటరు అతుల్ కుమార్ శుక్లాను వాతావరణ పరిశోధనా సంస్థ పీసీసీఎఫ్ గా బదిలీ చేసింది. రాయపూర్ రాష్ట్ర అటవీ పరిశోధనశిక్షణ సంస్థ డైరెక్టరుగా పనిచేస్తున్న పీవీనర్సింగ్ రావును వైల్డ్ లైఫ్ పీసీసీఎఫ్ గా నియమించింది.

చైనా తీరుపై అమెరికా మరోమారు ఆగ్రహం

-ఘర్షణ వాతావరణం సరికాదన్న విదేశాంగ మంత్రి

వాషింగ్టన్,జూన్20(ఆర్ఎన్ఎ): భారత్-చైనా సరిహద్దుల్లో చోటుచేసుకున్న ఘర్షణ వాతావరణంపై అగ్రరాజ్యం అమెరికా మరోమారు స్పందించింది. చైనా తీరును ఎండగడుతూ ఘాటుగా స్పందించింది. ఓ వైపు ప్రపంచ వేదికలపై దేశాలన్నీ శాంతిని కోరుతుంటే డ్రాగన్ మాత్రం పొరుగు దేశాలతో ఘర్షణ పడటం ఏంటని ఆ దేశ విదేశాంగ మంత్రి మైక్ పాంపియో విమర్శించారు. శుక్రవారం రాత్రి డెన్మార్క్‌తో నిర్వహించిన ఓ వీడియో కాన్ఫరెన్స్ సదస్సులో ఈ వ్యాఖ్యలు చేశారు. సరిహద్దుల వద్ద చైనా వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. ఇలాంటి సమయంలో ఘర్షణ వాతావరణం సహేతుకం కాదని అభిప్రాయపడ్డారు. అత్యధిక జనాభా ఉన్న దేశాల మధ్య వైరం అందరికీ నష్టం కలిగిస్తుందని అన్నారు. పొరుగు దేశ పౌరుల స్వేచ్ఛను హరించే హక్కు చైనాకు లేదని స్పష్టం చేశారు. ఒక్క భారత్‌తో మాత్రమే కాదని జపాన్, మలేషియా దేశాలతో కూడా సముద్రాల మధ్య సరిహద్దుల విషయంలో గొడవలు పడుతూనే ఉందని ఆక్షేపించారు. ఇలాంటి తీరు మార్చుకుంటే మంచిదని హితవు పలికారు. కాగా కరోనా వ్యాధి ప్రభలినప్పటి నుంచి అమెరికా చైనా తీరుపై గుర్రుగా ఉంది. ఇదే క్రమంలో తమ మిత్ర దేశం భారత్‌పై చైనా కయ్యానికి కాలు దువ్వడంతో అగ్రరాజ్యం సీరియస్‌గా ఉన్నట్టు ఈ ప్రకటనతో స్పష్టమౌతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

గంజాయితో పట్టుబడ లా విద్యార్థి

-ఆరునెలల జైలు శిక్ష

మైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): గంజాయితో పట్టబడ్డ విద్యార్థికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ ఇబ్రహీంపట్నం 25వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ తీర్పు వెల్లడించారని ఆదిబట్ల సీఐ నరేందర్ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్ ఆసిఫ్‌నగర్‌లో నివాసం ఉంటున్న సాయిని అరవింద్ అనే విద్యార్థి గంజాయితో పట్టుబడ్డాడు.

ఇతని స్వస్థలం కరీంనగర్ జిల్లా గొల్లపల్లి మండలం చందోలి అని తెలిపారు. నగరంలోని దోమల్‌గూడలోని ఏవీ కళాశాలలో న్యాయవాద విద్య మూడో సంవత్సరం చదువుతున్నాడు. కరీంనగర్‌లోని చెడు వ్యసనాల వల్ల అతనికి గంజాయి అలవాటైంది. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం కారులో గంజాయి పొట్లాలతో వస్తూ ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగ్లూర్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తున్న అప్పటి సీఐ గోవిందర్‌రెడ్డికి పట్టుబడ్డారు. దీంతో అతన్ని అరెస్టు చేసి గంజాయి, వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

హైదరాబాద్ మంగళ్‌హాట్ దూళ్‌పేట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తుల నుంచి గంజాయిని కొనుగోలు చేశానని, తనకు గంజాయి తాగే అలవాటు ఉందని పోలీసుల విచారణలో అంగీకరించాడు. ఈ కేసును విచారణ జరిపిన ఇబ్రహీంపట్నం 25వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ నిందితుడిని దోషిగా గుర్తిస్తూ శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. ఆదిబట్ల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గోవిందర్‌రెడ్డి, వరలక్ష్మి, శేఖర్ ఈ విచారణలో ఉన్నట్లు సీఐ నరేందర్ తెలిపారు.

సరిహద్దుల్లో పాక్ డ్రోణి కూల్చివేత

న్యూఢిల్లీ,జూన్20(ఆర్ఎన్ఎ): సరిహద్దుల్లో పాక్ డ్రోణిని భారత్ కూల్చేసింది. ఓ వైపు లద్దాఖ్ సరిహద్దులో చైనా చెలరేగి పోతుంటే.. మరోవైపు ఎల్‌వోసీ వెంబడి కవ్వింపులకు పాల్పడుతోంది పాకిస్తాన్. గూడఛర్య డ్రోన్‌లో ఆయుధాలను పంపి ఎల్‌వోసీ దాటిస్తోంది. శనివారం తెల్లవారుజామున భారత గగన తలంలోకి వచ్చిన పాక్ డ్రోన్‌ను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. కథువాలోని పన్సార్ ప్రాంతంలో అనుమానాస్పద డ్రోన్ డ్రోన్ కనిపించడంతో వెంటనే అప్రమత్తమైన బోర్డర్ సెక్యూరిటీ విభాగం.. దాడి చేసి దాన్ని కూల్చేసింది.

భారత భూభాగంలో డ్రోన్ పడిపోయింది. పాకిస్తాన్ స్పై డ్రోన్‌ను స్వాధీనం చేసుకొని.. తనిఖీ చేయగా అందులో ఆయుధాల బయటపడ్డాయి. ఐతే డ్రోన్‌లో ఆయుధాలను పెట్టి భారత్ వైపు డ్రోన్‌ను ఎందుకు పంపించారన్న దానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చేనేత కార్మికులకు రెండో విడత సాయం అందచేసత

ఆన్‌లైన్ ద్వారా నగదు విడదల చేసిన సిఎం జగన్
కరోనాతో ఆరు నెలల ముందే రెండో విడత నిధులు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని ప్రకటన

అమరావతి,జూన్20(ఆర్ఎన్ఎ): చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. వైఎస్ఆర్ నేతన్న నేస్తం రెండోవిడత కార్యక్రమాన్ని తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆన్‌లైన్ ద్వారా సీఎం ప్రారంభించారు. గత ఏడాది డిసెంబరులో తొలివిడత ఆర్థిక సాయాన్ని అందించగా.. కొవిడ్ ప్రభావంతో ఈ విడత సాయాన్ని ఆరు నెలల ముందుగానే అందిస్తున్నారు. మగ్గం ఉన్న నేతన్నలకు ఈ పథకం ద్వారా రూ.24వేల చొప్పున లబ్దిదారుల ఖాతాల్లో నగదు జమచేయనున్నారు. ఈ సందర్భంగా నేతన్న నేస్తం లబ్దిదారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం మాట్లాడారు. కరోనా కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికుల కష్టాలు చూసి.. 6 నెలల ముందుగానే ఆర్థికసాయం అందిస్తున్నట్టు తెలిపారు. కార్మికులకు మరింత చేయూత నందించేందుకు ఈ-మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని అధికారులను ఆదేశించినట్లు సీఎం చెప్పారు. అక్టోబర్ 2 నుంచి ఈ- ప్లాట్ ఫాం అందుబాటులోకి వస్తుందని, నాణ్యత, రవాణా, నగదు చెల్లింపు అంశాలపై కార్మికులు ప్రధానంగా దృష్టిసారించాలని సీఎం సూచించారు. కార్యక్రమంలో పరిశ్రమలశాఖ మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కరోనా సంక్షోభం కారణంగా ప్రభుత్వానికి ఆదాయం పూర్తిగా తగ్గిపోయినా ఇచ్చిన మాట నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలను అమలు చేస్తున్నారు. రాష్ట్రంలో 81,024 చేనేత కుటుంబాలకు రూ.24 వేల చొప్పున రూ.194.46 కోట్లను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నారు. కోవిడ్-19 కారణంగా 6 నెలల ముందుగానే ప్రభుత్వం సాయం అందించడం విశేషం. ఈ సదర్భంగా సిఎం మాట్లాడుతూ పాదయాత్రలో చేనేతల కష్టాలను చాలా దగ్గరగా చూశాను. వారందరికీ తోడుగా ఉంటానని వారికి మాట ఇచ్చాను . ఒక్కో ప్రాంతంలో ఒక్కొక్క ప్రఖ్యాతి గాంచిన చేనేత పరిశ్రమ ఉన్నా కూడా, మార్కెటింగ్ సరిగా లేక, ముడిసరుకుల ధరలు ఎక్కువగా ఉండడం, ఎలా బ్రతకాలో అర్థంకాని పరిస్థితి వారిది. గత ఏడాది నా పుట్టినరోజున డిసెంబర్ 21న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాం. మళ్లీ ఈ ఏడాది కూడా అదే రోజున ప్రారంభిద్దామనుకున్నాం. కరోనా కారణంగా ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోవడానికి, అంతవరకూ వేచి చూడ్డం ఇష్టంలేక ఇప్పుడే ఇస్తున్నాం. మగ్గం ఉన్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.24వేలు ఇస్తామని చెప్పాం. ఈ మాట నెరవేరుస్తూ వైయస్సార్ నేతన్న నేస్తం కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. దేవుడిదయతో, మీ అందరి ఆశీర్వాదాలతో అడుగు ముందుకు వేస్తున్నామని అన్నారు. గత ఏడాది వైయస్సార్ నేతన్న నేస్తం కింద రూ. 200 కోట్లు సుమారుగా ఇస్తే.. ఇవాళ రూ. 406 కోట్లకు పైగా ఇస్తున్నాం. ఆప్కోకు గత ప్రభుత్వం పెట్టిన రూ.103 కోట్లతో పాటు, రెండో ఏడాది వైయస్సార్ నేతన్న నేస్తకోసం మరో రూ.200 కోట్లు సుమారుగా ఇస్తున్నాం. కరోనా నివారణా చర్యల్లో భాగంగా ఆప్కోనుంచి బట్టను మాస్కుల తయారీకి కొన్నాం. దీనికోసం రూ. 109 కోట్లు ఇస్తున్నామన్నారు. రైతు భరోసా, అమ్మ ఒడి, పెన్షన్లు సుమారు రూ.60లక్షల మందికి ఇస్తున్నాం. పేదవాడి బతుకులు మార్చే విధంగా ఇంగ్లీషు మీడియం తెస్తున్నాం. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇస్తూ నామినేషన్ పనుల్లో, పదవుల్లో చట్టాలే తీసుకువచ్చాం . కేబినెట్‌లోనే ఏకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 60శాతం మంత్రి పదవులు ఇచ్చాం . ఐదుగురు డిప్యూటీ సీఎంల్లో నలుగురు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చాం. 3.89 కోట్ల మందికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి రూ.40వేల కోట్లకుపైగా ఇచ్చాం. ఎలాంటి లంచాలు లేకుండా, వివక్ష లేకుండా.. వారి చేతికే ఇవ్వగలుగుతున్నాం. గ్రామస్థాయి నుంచి గొప్ప మార్పులు తీసుకు రాగలిగాం. ఈ 13 నెలల్లోనే ఇవన్నీ చేయగలిగాం అంటే దేవుడి దయ, మీ అందరి దీవెనల వల్లే ఇది సాధ్యమయింది. ఈ లబ్దిదారుల జాబితా, ఎంపికకు సంబంధించి దాదాపు 80వేల కుటుంబాలకు మంచి జరుగనుంది. గ్రామ వాలంటీర్లు సర్వేచేసి లబ్దిదారులను గుర్తించి గ్రామ సచివాలయంలో సామాజిక తనిఖీ కోసం ఒక జాబితాను పెట్టాం. ఒకవేళ జాబితాలో పేరు లేకపోతే ఎలా నమోదు చేసుకోవాలో వివరాలు కూడా అక్కడ పెట్టాం. ఇంకా నెలరోజుల సమయం ఉంది. ప్రతి ఒక్కరికీ మంచి చేయాలనే తపించే ప్రభుత్వం మనది. పథకాన్ని ఎగరగొట్టాలనే ఆలోచన చేసే ప్రభుత్వం మనది కాదు. అర్హత ఉండి.. మీపేరు జాబితాలో లేకపోతే గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి. వెంటనే పరిశీలించి మళ్లీ వచ్చే నెల ఇదే తేదీలోగా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా మంచి చేస్తాం. ఏవైనా సందేహాలుంటే 1902 అనే నంబర్‌కు కాల్ చేసి నివృత్తి చేసుకోవచ్చన ఇసిఎం జగన్ హామీ ఇచ్చారు.

ఏపీలో టెన్త్ పరీక్షలు రద్దు.!



అమరావతి,జూన్ 20: ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో పదోతరగతి పరీక్షలు రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే పది పరీక్షలను ఆరు పేపర్లకు కుదించిన ఆ రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలను పూర్తిస్థాయిలో రద్దు చేయడంపై సమాలోచన చేస్తోంది. పరీక్షల రద్దుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు ఆ రాష్ట్ర విద్యాశాఖమంత్రి ఆదిమమూలపు సురేశ్ తెలిపారు. ఈ విషయంపై సాయంత్రానికి ప్రభుత్వం అధికారికంగా ఓ నిర్ణయాన్ని తీసుకొనే అవకాశముంది. తెలంగాణలో ఇప్పటికే విద్యార్థుల ఆరోగ్య శ్రేయస్సు దృష్ట్యా పరీక్షలను రద్దు చేసిన సంగతి తెలిసిందే.

కరోనా జాగ్రత్తలు తీసుకోవాల్సిందే: ఎర్రబెల్లి

వరంగల్ రూరల్,జూన్20(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా కరోనా కేసులు అధికమవుతున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తల పాటించకపోవడంతోనే కేసులు పెరిగాయని అన్నారు. రాయపర్తి మండల కేంద్రంలో హైమస్ లైట్లను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. కరోనా నేపథ్యంలో అందరు జాగ్రత్తగా ఉండాలని కోరారు. రైతుల కోసం కేసీఆర్ ఉచిత విద్యుత్ అందిస్తూ.. పెట్టుబడి సాయం అందిస్తూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఎస్ఆర్ఎస్పీ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఉపాధి పనులను కూడా వ్యవసాయానికి అనుసంధానం చేస్తూ రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని కొనియాడారు.

పేకాటస్థావరంపై టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడి
ఆరుగురు జూదరుల అరెస్ట్ 2590రూపాయల నగదు స్వాధీనం

కరీంనగర్,జూన్ 20తకరీంనగర్‌లోని పద్మనగర్ పాతగోదాంల వద్ద పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్‌పోలీసులు శుక్రవారం సాయంత్రం మెరుపుదాడి నిర్వహించారు. ఈసందర్భంగా 06గురు జూదరులను అరెస్టు చేయడంతోపాటు 2590రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కరీంనగర్ టూటౌన్‌పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. ఈమేరకు కేసు నమోదు చేశామని టూటౌన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మణ్‌బాబు తెలిపారు.

టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అందిన పక్కాసమాచారం మేరకు పద్మనగర్‌లోని పాత గోదాంలవద్ద పేకాట కొనసాగుతున్న కేంద్రంపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా జూదం ఆడుతున్న అదేప్రాంతానికి చెందిన ఏ శివ, బండారి బాలు, దీకొండ సతీష్, కిన్నెర కృష్ణ, దీకొండ రమేష్, బొంగిని శ్రీనివాస్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్దనుండి 250రూపాయల నగదును స్వాధీనం చేసుకుని టూటౌన్ పోలీసులకు అప్పగించారు. పేకాటస్థావరంపై దాడిజరిపిన టాస్క్‌ఫోర్స్ విభాగం పోలీసులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అభినందించారు.

కర్టన్ రైజర్: రష్యా విక్టరీడే పరేడ్-2020లో పాల్గొననున్న భారత సాయుధ దళాలు

హైదరాబాద్, జూన్ 201941-1945 మధ్య జరిగిన గొప్ప దేశభక్తి యుద్ధంలో సోవియట్ ప్రజలు విజయం సాధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 24న మాస్కోలోని రెడ్ స్క్వేర్‌లో నిర్వహించనున్న విక్టరీడే మిలిటరీ పరేడ్‌లో భారత్ కూడా పాల్గొననుంది. ఈ 75 ఏండ్ల వార్షికోత్సవంలో కల్నల్ ర్యాంక్ ఆఫీసర్ నేతృత్వంలో త్రివిధ దళాలలోని అన్ని ర్యాంకుల సిబ్బందితో కూడిన భారతీయ సాయుధ దళాల వారు పాల్గొననున్నారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అనచివేత శక్తులకు వ్యతిరేకంగా నార్త్ ఆఫ్రికన్ క్యాంపయిన్, ఈస్ట్ ఆఫ్రికన్ క్యాంపయిన్‌తో పాటు వెస్ట్రన్ డిసర్ట్ క్యాంపయిన్, యూరోపియన్ థియేటర్‌లలో పోరుసల్పిన అతిపెద్ద మిత్రరాజ్యాల దళాలలో బ్రిటీష్ ఇండియన్ సాయుధ దళాలు ఒకటి. ఆయా క్యాంపయిన్‌లో దాదాపు 34,354 మందికి పైగా గాయపడడంతో పాటుగా దాదాపు 87 వేల మంది భారతీయ సైనికుల త్యాగాలు దాగి ఉన్నాయి.

నాలుగు వేలకు పైగా పురస్కారాలు..

ఇండియన్ మిలిటరీ అన్ని రంగాల్లోనూ ముందుండి పోరాడటమే కాకుండా దక్షిణ, ట్రాన్స్ - ఇరానియన్ లెండ్-లీజ్ మార్గంలో రవాణా ఇతర సౌకర్యాలను నిలిపి ఉంచే విషయమై భారత దళం చర్యలు చేపట్టింది. దీని ద్వారా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, యుద్ధ పరికరాల మద్దతుతో పాటు ఆహారం సోవియట్ యూనియన్, ఇరాన్ మరియు ఇరాక్ దేశాలకు వెళ్లేందుకు తగిన తోడ్పాటును అందించారు. ఈ యుద్ధంలో భారత సైనికుల శౌర్యం నాలుగు వేలకు పైగా పురస్కారంతో గుర్తించబడింది. ఇందులో 18 విక్టోరియా మరియు జార్జ్ క్రాస్ అవార్డులు కూడా ఉన్నాయి. దీనికి తోడుగా అప్పటి సోవియట్ యూనియన్ భారత సాయుధ దళాల శౌర్యాన్ని మెచ్చుకుంది. 23 మే 1944 డిక్రీ ద్వారా, యుఎస్ఎస్ఆర్ యొక్క సుప్రీం సోవియట్ యొక్క ప్రెసిడియం మిఖాయిల్ కాలినిన్ మరియు అలెగ్జాండర్ గోర్కిన్ సంతకం చేసిన ప్రతిష్టాత్మక ఆర్డర్స్‌ఆఫ్ ది రెడ్ స్టార్‌ను ఇండియన్ ఆర్మీ సర్వీస్ కార్ప్స్ యొక్క సుబేదార్ నారాయణన్ రావు నిక్కం, హవాల్దార్ గజేంద్ర సింగ్ చాండ్‌లకు ప్రదానం చేశారు. విక్టరీ డే పరేడ్‌లో పాల్గొనే కవాతు బృందానికి సిక్ లైట్ ఇన్ఫాంట్రీ రెజిమెంట్ యొక్క ప్రధాన ర్యాంక్ అధికారి నాయకత్వం వహిస్తారు. రెజిమెంట్ రెండవ ప్రపంచ యుద్ధంలో ఎంతో శౌర్యంతో పోరాడింది మరియు ఇతర శౌర్య పురస్కారాలలో దాదాపు నాలుగు బాటిల్ హానర్స్, రెండు మిలిటరీ క్రాస్లను సంపాదించడం గర్వ కారణం.

ఉపాధిహామీ కింద 1200కోట్లతో జలహితం
-కలెక్టరేట్‌లో సమీక్షించిన మంత్రి సబిత

వికారాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో జాతీయ ఉపాధి హామీ కార్యక్రమం క్రింద రూ. 1200 కోట్లతో జలహితం కార్యక్రమం చేపట్టిందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జలహితం పేరిట చెరువులు, కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. లాక్ డౌన్ సమయంలో పని కోల్పోయిన వలస కార్మికులకు, గ్రామీణ ప్రాంత ప్రజలకు జలహితం కార్యక్రమం ద్వారా ఉపాధి కల్పిస్తామన్నారు. చెరువుల పునరుద్ధరణ ద్వారా భూగర్భ జలాలను పెంపొదించవచ్చన్నారు. ఇదిలా ఉండగా దేశంలోనే మన రాష్ట్రం ఉపాధి హామీ పని దినాలు కల్పించడంలో ముందంజలో ఉందన్నారు. అదే విధంగా జిల్లాలో ఈ నెల 25 నుంచి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున హరితహారం కార్యక్రమాన్ని చేపట్టేందుకు దృష్టి సారించామన్నారు. జిల్లాలో 44 లక్షల పై చిలుకు చెట్లు పెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు స్వాధీనం
ముగ్గురిని అరెస్టేసిన పోలీసులు

భూపాలపల్లి,జూన్20(ఆర్ఎన్ఎ): నకిలీ విత్తనాల విక్రయదారులపై భూపాలపల్లి పోలీసులు కొరడా ఝుళిపించారు. జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల గుట్ట రట్టయ్యింది. గణపురం మండలం చెల్పూరులో రూ.10 లక్షల విలువైన ఐదు క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా విత్తనాలను అమ్ముతున్న ముగ్గురిని అరెస్టు చేశామని జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ సంగ్రాం పాటిల్ వెల్లడించారు. నిందితుల నుంచి రూ.35 వేల నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ విత్తనాలతో పట్టుబడిన ముగ్గురిని అరెస్ట్ చేశారు. గణపురం మండలం చెల్పూరు టి జంక్షన్ వద్ద వరంగల్ నుండి భూపాలపల్లి వైపు వస్తున్న ఐ 20 కారును అనుమానంతో సీసీఎస్ టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. కారులో గోనె సంచుల్లో సుమారు 5 క్వింటాళ్ల పత్తివిత్తనాలను గమనించారు. వాటిని పరిశీలించగా నకిలీ విత్తనాలు అని తేలింది. దీంతో కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు, వారి సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ విత్తనాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

అమరులకు నివాళి అర్పించిన మంత్రి
వారి త్యాగంతో దేశం గర్విస్తోందన్న ఇంద్ర

నిర్మల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో కల్నల్ సంతోష్‌బాబుతో పాటు గల్‌ఆన్ ఘర్షణలో అమరులైన జవాన్లకు నివాళులు అర్పించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్,జూన్20(ఆర్ఎన్ఎ): గల్వాన్ లోయలో ప్రాణాలర్పించిన సైనికులను చూసి దేశం గర్విస్తున్నదని, వారి త్యాగాలు మరువలేనివని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో ఆయన భారత్, చైనా బలగాల మధ్య జరిగిన ఘర్షణలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులు అర్పించారు.

ంగల్వాన్ ఘర్షణల్లో మరణించిన సైనికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు.

కల్నల్ సంతోష్ బాబుకు కుంటుంబానికి రూ.5 కోట్లు, ఆయన భార్యకు గ్రూప్-1 ఉద్యోగం ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని చెప్పారు. నిజంగా సిఎం కెఇసార్ ప్రకటన సైనికుల్లో ధైర్యం నింపేదిగా ఉందన్నారు. అంతకుముందు నిర్మల్ నియోజకర్గంలోని నర్సాపూర్ మండలంలో పర్యటించారు. మండలంలోని అంజనీ గ్రామానికి రైతు జాధవ్ శ్యామ్ ఇటీవల మృతిచెందారు. దీంతో ఆయన కుటుంబానికి రూ.5 లక్షల రైతుబందు చెక్కును అందించారు. ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన కళ్యాణిని ఆయన అభినందించారు.

చైనా వస్తువులు నిషేధించాలంటూ ర్యాలీ

సంగారెడ్డి,జూన్20(నేటినిజం ప్రతినిధి): భారత్-చైనా సరిహద్దు ఘర్షణల నేపథ్యంలో దేశంలో చైనా వస్తువులను బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు ఊపందుకున్నాయి. తాజాగా సంగారెడ్డిలో చైనా వస్తువులు బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. భారత్-చైనా సరిహద్దుల్లో ఇరు దేశాల జవాన్ల మధ్య జరిగిన ఘర్షణలో 20 మందికిపైగా భారత జవాన్లు అసువులుబాసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో చైనాను వ్యతిరేకిస్తూ, చైనాకు బుద్ధి చెప్పాలంటే ఆదేశంలో తయారైన వస్తుల వాడకాన్ని నిషేధించాలంటూ డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

తెలంగాణ ఆర్టీసీ కార్గో సర్వీసులు ప్రారంభం
ఆర్టీఏ కార్యాలయంలో ప్రారంభించిన మంత్రిపువ్వాడ

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఆర్టీసీ పార్సిల్, కొరియర్ అండ్ కార్గో సర్వీసులను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శుక్రవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో అధికారికంగా ప్రారంభించారు. కార్గో సేవలు అందుబాటులోకి వచ్చాయని... ఇక ఈరోజు నుంచి పార్సిల్ సేవలను కూడా మొదలుపెడుతున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీలో ప్రయాణానికి మంచి స్పందన ఉందని.. అలాగే వస్తువుల రవాణాపై కూడా నమ్మకం ఉంటుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీలో ప్రైవేట్ సేవలు రద్దు చేశామని.. కార్గో, పార్సిల్ విభాగానికి కృష్ణకాంత్‌ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు.తద్వారా రూ. 180- 200 కోట్ల బిజినెస్ చేసే అవకాశం ఉందన్నారు. ఆర్టీసీ సిబ్బందిని ఈ సేవల్లో వాడుకుంటామని.. త్వరలోనే మొబైల్ యాప్ కూడా తీసుకొస్తామని పువ్వాడ తెలిపారు. అన్ని బస్‌స్టేషన్లలో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. అదే విధంగా.. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి కూడా బుకింగ్‌లు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే జీవో తీసుకురానున్నట్లు వెల్లడించారు. బస్సుల ద్వారా కరోనా వ్యాప్తి జరగడం లేదని పువ్వాడ అన్నారు. లాక్‌డౌన్ సడలింపుల నేపథ్యంలో మే 19 నుంచి తెలంగాణలో బస్సులు నడుపుతున్నామని... ఆర్టీసీ బస్సుల్లో అందరూ 1ధైర్యంగా ఎక్కవచ్చన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల జాబ్ సెక్యూరిటీపై త్వరలోనే జీవో తీసుకువస్తామని తెలిపారు. ఆర్టీసీ కష్టకాలంలో ఉందని.. అందుకే అవసరం మేరకే బస్సులు తిప్పుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రతిరోజు ఆర్టీసీకి రూ. 12 కోట్ల ఆదాయం రావాల్సి ఉన్నా.. ప్రస్తుతం కేవలం రూ. 4 కోట్లు మాత్రమే వస్తుందని తెలిపారు. అదే విధంగా.. ఆర్టీసీ ఉద్యోగులకు 50శాతం జీతం ఇస్తున్నామని.. కరోనా లక్షణాలు ఉన్న సిబ్బందికి.. సంస్థ సొంత ఖర్చులతో పరీక్షలు చేయిస్తామని హామీ ఇచ్చారు. కాగా ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇప్పటి వరకు ఆర్టీసీలో కొనసాగుతున్న ప్రైవేట్ పార్సిల్ ఏజెన్సీల ఒప్పందాలను రద్దు చేసినట్లు అధికారులు వెల్లడించారు. లాక్‌డౌన్ సమయంలో సేవలందించిన కార్గో బస్సులు.. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల మధ్య నిత్యావసర వస్తువులు, అంగన్వాడీ వస్తువులను సరఫరా చేసిన విషయం తెలిసిందే. ఈ విషయం గురించి ఆర్టీసీ ఎండీ సునీల్ శర్మ మాట్లాడుతూ.. తెలంగాణ ఆర్టీసీ పార్సిల్, కొరియర్ అండ్ కార్గో సర్వీసులు అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో.. ఆర్టీసీకి మంచి ఆదాయం ఉంటుందన్నారు. దశల వారీగా పార్సిల్, కొరియర్ సర్వీసులను తీసుకొస్తామని తెలిపారు.

భార్యను బ్లాక్‌మెయిల్ చేసి కోటి లాగిన ఘనుడు
-ఫిర్యాదుతో రంగంలోకి దిగి పట్టేసిన పోలీసులు

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): భార్యను బ్లాక్‌మెయిల్ చేసి ఓ భర్త ఏకంగా కోటి రూపాయలు వసూలు చేశాడు. ఈ ఘటన గచ్చిబౌలిలో శుక్రవారం వెలుగుచూసింది. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న భార్యను భర్త సంతోష్ వేధింపులకు గురిచేశాడు. మిత్రుడి పేరుతో ఆమెకు మెసేజ్‌లు, అశ్లీల ఫొటోలు పంపించి బ్లాక్‌మెయిల్‌కు దిగాడు. డబ్బులు ఇవ్వకుంటే ఫొటోలు సోషల్ మీడియాలో పెడతానని బెదిరించి రూ.కోటి వసూలు చేశాడు. అయితే, భర్త ప్రవర్తనపై అనుమానం వచ్చిన భార్య సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల దర్యాప్తులో సంతోష్ ఘనకార్యం బయటపడింది. సైబరాబాద్ మహిళా పోలీసులు సంతోష్‌ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. భార్యను మోసం చేసిన సంతోష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని మాదాపూర్ ఏసీపీ శ్యామ్ తెలిపారు. గతంలో కూడా కొంతమంది మహిళలను సంతోష్ వేధించినట్టు సమాచారం ఉందని పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు బానిసైన సంతోష్ భార్య చివరకు భార్యను సైతం వేధించాడని చెప్పారు. సంతోష్‌కు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

డెహ్రాడూన్‌లో 48 గంటలపాటు కఠిన లాక్‌డౌన్

డెహ్రాడూన్, జూన్ 20: ఉత్తరాఖండ్ రాష్ట్ర రాజధాని డెహ్రాడూన్‌లో 48 గంటలపాటు కఠిన లాక్‌డౌన్ విధించారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి సోమవారం ఉదయం 7 గంటల వరకు ఈ లాక్‌డౌన్ అమల్లో ఉంటుందని డెహ్రాడూన్ నగర సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్వేత చౌబే చెప్పారు. రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో శని, ఆదివారాలు నగరంలో కఠిన లాక్‌డౌన్ అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు.

ఈ 48 గంటల లాక్‌డౌన్ సమయంలో అత్యవసరాలు, నిత్యవసరాలకు సంబంధించిన మెడికల్ షాపులు, క్లినిక్‌లు, ఆస్పత్రులు, కిరాణా దుకాణాలు తప్ప మిగతా అన్ని రకాల షాపులు, సంస్థలు మూసే ఉంటాయని డెహ్రాడూన్ పోలీసులు స్పష్టం చేశారు. కాగా, ఐసీఎమ్మార్ లెక్కల ప్రకారం ఉత్తరాఖండ్‌లో ఇప్పటివరకు మొత్తం 2,177 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. అందులో 1433 మంది వైరస్ బారి నుంచి కోలుకుని డిశ్చార్జి కాగా, 718 యాక్టివ్ కేసులు ఉన్నాయి. 26 మంది కరోనా రోగులు మృతిచెందారు.

కల్నల్ సంతోష్ కుటుంబానికి సర్కార్ బాసట
5కోట్ల నగదు..భార్యకు గ్రూప్ వన్ ఉద్యోగం
అలాగే నివాస స్థలం కూడా ఇవ్వాలని నిర్ణయం
సిఎం కెసిఆర్ ఉదార నిర్ణయం...తానే స్వయంగా ఇస్తానని ప్రకటన

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): గాల్వన్ లోయలో చైనా సైనికులతో జరిగిన ఘర్షణలో మరణించిన కర్నల్ సంతోష్‌బాబు కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని సీఎం కేసీఆర్ ప్రకటించారు. సంతోష్‌బాబు కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం రూ.5 కోట్ల ఎక్స్‌గ్రేషియాతోపాటు నివాసస్థలం, సంతోష్ భార్యకు గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం ఇవ్వనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు. తాను స్వయంగా సంతోష్‌బాబు ఇంటికి వెళ్లి సాయం అందిస్తానని సీఎం కేసీఆర్ తెలిపారు. ఇదే ఘర్షణలో మరణించిన 19 మంది కుటుంబసభ్యులకు కూడా ఒక్కొక్కరికి రూ. 10లక్షల చొప్పున రాష్ట్రప్రభుత్వం తరపున కేంద్ర రక్షణ మంత్రి ద్వారా అందిస్తామన్నారు. సరిహద్దుల్లో దేశ రక్షణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న సైనికులకు యావత్ దేశం అండగా నిలవాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. వీరమరణం పొందిన సైనికుల కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తద్వారా సైనికుల్లో ఆత్మవిశ్వాసం, వారి కుటుంబాల్లో భరోసా నింపాలి. దేశమంతా మీ వెంటనే ఉందనే సందేశం అందించాలని పిలుపునిచ్చారు. వీరమరణం పొందిన సైనికులకు కేంద్రం ఎలాగూ సాయం చేస్తుంది. కానీ రాష్ట్రాలు కూడా సహాయ సహకారాలు అందించాలని, అప్పుడే సైనికులకు, వారి కుటుంబాలకు దేశం మా వెంట నిలుస్తుందనే నమ్మకం కలుగుతుందన్నారు. సింబల్ ఆఫ్ యూనిటీని ప్రదర్శించాలన్నారు. కరోనాతో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ మిగతా ఖర్చులు తగ్గించుకుని సైనికుల సంక్షేమానికి పాటుపడుతమని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అందుకే కల్నల్ సంతోష్‌బాబు కుటుంబానికి చేయూతను ఇస్తామన్నారు. సిఎం ప్రకటనతో విమర్శలు చేసిన విపక్షాల నోళ్లకు మూతపడిందనిభావించాలి.

నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు
నిధులు విడుదలతో పూర్తవుతున్న పథకాలు
స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో మంత్రి మహ్మూద్ అలీ

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించేందుకు జీహెచ్ఎంసి ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తోందని హోంమంత్రి మహమూద్‌అలీ పేర్కొన్నారు. ఇప

నాన్న - ఫ్యామిలీ గాడ్ ఫాదర్

(21 జూన్ రోజున పితృ దినోత్సవం సందర్భంగా)

నాన్న కుటుంబానికి భరోసానిచ్చే నీడ. మది తెర వెనుక వేదనలు దాచుకొని సకల సంతోషాలు పంచాలని తపించే నిత్య కృషీవలుడు. అమ్మకు ఆరాధ్య దైవం. పిల్లల జీవితంలో తనో సూపర్ హీరో, ఫ్రెండ్, ఫిలాసఫర్ మరియు క్రిటిక్. కన్నీళ్లని చెమటగా మార్చే నేర్పరి. సమస్యల వలయంలో చిక్కినప్పటికీ, కుటుంబాన్ని తీరం దాటించే ధీరుడు. నాన్న, పిత లేదా తండ్రికి ప్రతి ఒక్కరి బతుకులో మర్చిపోలేని అనుబంధం అల్లుకొన ఉంటుంది. అమ్మానాన్నలే ఆతి గురువులు, భగవత్ సమానులు. భారతీయ సంస్కృతిలో అమ్మానాన్నలకు పిల్లలతో జీవితాంతం విడదీయరాని అనురాగబంధాలు పెనవేసుకొని ఉంటాయి. పాశ్చాత్య సంస్కృతిలో రెక్కలొచ్చిన పిల్లలు వేరు సంసారాలను ఏర్పరుచుకొని అమ్మానాన్నలకు దూరం కావడం సంప్రదాయంగా వస్తున్నది.

పచ్చగా కనిపించే కుటుంబ వృక్షానికి కారణమైన కనిపించిని తల్లివేరు నాయన. నాన్న అమూల్య ప్రేమలను గుర్తుచేసుకొని ప్రతి జూన్ మూడవ ఆదివారం రోజున ప్రపంచవ్యాప్తంగా ఫాదర్స్ డే లేదా పితృ దినాన్ని జరుపుకోవడం ఆనవాయతీగా వస్తున్నది. ఈ సంవత్సరం జూన్ 21 ఆదివారం రోజున వివిధ దేశాలు ఫాదర్స్ డే జరుపుకుంటోంది. అమ్మ జన్మనిస్తుంది, నాన్న జన్మకు పరమార్థాన్ని నేర్పిస్తాడు. జన్మ నిచ్చిన పిల్లల విజయం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసే బహుబలే నాన్న. అమెరికాకు చెందిన సొనోరా స్మార్ట్ డోడ్ 1910లో ఫాదర్స్ డేను జూన్ 3వ ఆదివారం జరుపుకోవడం ప్రారంభించారు. యూరప్‌లో ఈ రోజును సేయింట్ జోసెఫ్స్ డేగా మార్చి 19న కూడా నిర్వహిస్తారు. ఈ రోజున నాన్నకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రీటింగ్ కార్డులు, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, షర్ట్స్, కాఫీ మగ్గులు లాంటివి ప్రేమపూర్వకంగా సమర్పించే ప్రత్యేక సందర్భమిది. కొన్ని దేశాలు ఫాదర్స్ డైను వేరు వేరు రోజుల్లో జరుపుకుంటారు.

భాతదేశంలో కూడా జూన్ 3వ ఆదివారం, అనగా 21 జూన్ రోజున తండ్రుల దినం జరుపుకుంటోంది. మన దేశంలో కుటుంబ వ్యవస్థే విలువలను పునాది. కుటుంబాన్ని తన భుజస్కంధాన మోసే బలశాలి. ఎన్ని సేవలు చేసిన తీరని రుణం నాన్నది. కృతజ్ఞతలు ఆశించని అమాయకత్వం తండ్రిది. అమ్మ గర్భంలో పురుడుపోసుకొని జన్మిస్తే, నాన్న నడకను మరియు నడతను నేర్పించగల మేధావి. పిల్లల శారీరక, మానసిక, ఆర్థిక, భావోద్వేగ ఎదుగుదలలో నాన్న నిచ్చెనలా నిలబడగల ధైర్యశాలి. అమ్మ లోకంలోని తెస్తుంది, నాన్న లోక సంక్లిష్టతలను విడమర్చి నేర్పించే అది గురువు. అమ్మ కడుపును చూస్తుంది, నాన్న భవిష్యత్తును నిర్మిస్తాడు. ఈ రోజున నాన్న త్యాగాలను గుర్తుచేసుకుంటూ, కుటుంబ మరియు సమాజ ఎదుగుదలలో తండ్రుల పాత్రలను గుండెలో నింపుకోగల పవిత్ర క్షణాలివి. అమ్మ కన్నీళ్లతో ప్రేమను పంచితే, నాన్న చేమటతో సుఖసౌభాగ్యాలు వితరణ చేయగలడు. కుటుంబంలో కృతజ్ఞత, గుర్తింపు, ప్రశంసలు ఆశించక, కుటుంబ మూలస్తంభంగా నిలిచే మౌనముని నాన్న. నాన్న ఆస్తిపాస్తులను మాత్రమే కాకుండా పిల్లల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అవిశ్రాంత శ్రామికుడు. నాన్నను ప్రతి రోజూ పూజ్యభావంతో చూసినప్పటికీ ఫాదర్స్ డే రోజున వారి హృదయం సంతోషంతో ఉప్పొంగేలా ఉత్సవ శోభతో పాదాభివందనాలు సమర్పిద్దాం. నాన్న మనసు నొచ్చుకునేలా ఎప్పుడూ ప్రవర్తించవద్దు. నాన్నను ఆప్తమిత్రుడిలా గుండెలో పెట్టుకొని కాపాడుకుందాం. నాన్న ఎన్నటికీ మన శ్రేయోభిలాషి అని మరువరాదు. మనలో ఉన్నపుడే నాన్న విలువను తెలుసుకుందాం. ప్రతి విషయంలో నాన్న అనుభవాన్ని గౌరవిద్దాం. చేతులు కాలాక ఆకులు పట్టవద్దు. నాన్న ఉన్నపుడే తన విలువ తెలుసుకుందాం. నాన్న రుణం తీర్చుకోలేనిదని తెలుసుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ప్రైవేట్ ఆస్పత్రుల్లో తగ్గింపు రేట్లు

అమిత్‌షా సమీక్ష అనంతరం కోవిడ్ రేట్ల ప్రకటన

న్యూఢిల్లీ,జూన్19(ఆర్ఎన్ఎ): దేశ రాజధానిలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో కోవిడ్ బెడ్‌లకు కొత్త తగ్గింపు రేట్లను వీకే పాల్ కమిటీ సిఫారసు చేసినట్టు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ శుక్రవారంనాడు ప్రకటించింది. ఢిల్లీలో కరోనా వైరస్ పరిస్థితిపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇటీవల సమీక్షించిన అనంతర క్రమంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది. కమిటీ సిఫారసు ప్రకారం అమలులోకిత రాబోతున్న రేట్ల వివరాలు ఇలా ఉన్నాయి.ప్రైవేటు ఆసుపత్రుల్లో ఐసొలేషన్ బెడ్ రేటు రోజుకు రూ.8000–10,000 వరకూ ఉండనుంది. ఐసీయూలో వెంటిలేటర్ లేకుండా రోజుకు రూ.13.000 నుంచి 15,000 అవుతుంది. ఐసీయూ వెంటలేటర్‌కు రోజువారీ చార్జీ 15,000 నుంచి 18,000 ఉంటుంది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వు జారీ చేయనుంది. ఇప్పటి వరకూ ఐసెలేషన్ వార్డ్ బెడ్‌లకు రోజుకు రూ.24,000 నుంచి 25,000 వేలు వసూలు చేస్తున్నారు. వెంటలేటర్ లేని ఐసీయూకు రూ.34,000 నుంచి 43,000, ఐసీయూ వెంటలేటర్‌తో రోజుకు రూ.44,000 నుంచి 54,000 చార్జి వసూలు చేస్తున్నారు. పీపీఈ కిట్స్ చార్జీలు అదనంగా వసూలు చేస్తారు.

కాగా, ప్రైవేటు ఆసుపత్రుల్లో కోవిడ్ పడకల చార్జీలను నియంత్రించడం ద్వారా సామాన్య ప్రజానీకానికి అమిత్‌షా ఉపశమనం కలిగించాలని నిర్ణయించారని, ఇందులో భాగంగానే ఐసొలేషన్ బెడ్లు, ఐసీయూలు, వెంటలేటర్ సపోర్ట్‌తో ఐసీయూకు ఇతమిత్థమైన రేట్లు నిర్ధారించేందుకు నీతి ఆయోగ్ సభ్యుడితో కమిటీ ఏర్పాటు చేశారని హోం శాఖ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నేపథ్యంలోనే కోవిడ్ బెడ్లకు కొత్త తగ్గింపు రేట్లను కమిటీ తాజాగా సిఫారసు చేసంది.

సేంద్రీయ ఎరువుల వాడకమే మేలు

సాగు ఖర్చులు తగ్గించుకునే అవకాశాలు

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): నియంత్రిత వ్యవసాయంతో పాటురసాయన ఎరువుల వినియోగం తగ్గించి మట్టిలో పోషకాలను పెంచేందుకు కృషిచేయాలని జిల్లాల వ్యవసాయా అధికారులు రైతులకు సూచిస్తు న్నారు. దీంతో వ్యవసాయ ఖర్చులు కూడా తగ్గుతాయని పిలుపునిచ్చారు. అలాగే భూసారం కూడా పెరుగుతందన్నారు. ప్రభుత్వం కూడా సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్‌ఆసహం ఇస్తోందన్నారు. రసాయన ఎరువుల వినియోగం పెరిగి భూమికి తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. అన్నదాతలు ఈ విషయాన్ని గుర్తించి రసాయన ఎరువులకు బదులు సేంద్రీయ ఎరువులతో పంటలు సాగు చేయాలన్నారు. రైతన్నలు మట్టిని కాపాడితే సమాజాన్ని కాపాడినవారు అవుతారన్నారు. అవసరమైన దానికంటే ఎక్కువ మోతాదులో రసాయన ఎరువులు వాడకం వల్ల భూసారం కోల్పోయి పంట నాణ్యత హీనంగా వస్తుందన్నారు. తద్వారా ఆ పంటను స్వీకరించిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు,. వ్యవసాయ శాఖ ద్వారా భూసార పరీక్షలు చేయించుకుని రైతులు తమ పోలాల్లో ఏ పోషకాలు లోపించాయో తెలుసుకోవ చ్చన్నారు. అవసరమైనంత మేరకు నత్రజని పోటాష్‌లు, వినియోగించాలన్నారు అంతేకాకుండా భూమి యొక్క బౌతిక రసాయన స్థితిని బట్టి ఆభూమిలో ఏఏ పంటలు పండుతాయి అనే విషయాన్ని కూడా తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. అధిక మొత్తంలో రసాయనాలు వాడి భూమిలోని పోషకాలు తగ్గించకుండా భూమిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం రైతులపై ఉందన్నారు. భూసారం తగ్గకుండా తీసుకో వాల్సిన జాగ్రత్తలు ముందుగానే తెలుసుకుని వాటిని అవలంబించాలన్నారు. భూమి ఆరోగ్యంగా ఉంటేనే నాణ్యమైన పంటు పండే అవకాశం ఉందన్నారు. పంటకు కావాల్సిన పోషకాలను భూమి ఇస్తుందని భూమిని ఆరోగ్యంగా ఉంచేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్మికంపోస్ట్ సబ్సిడీని వినియోగిం చుకోవాలన్నారు. ఇదిలావుంటే వర్మికంపోస్టు యూనిట్లు కావల్సిన రైతులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఉద్యాన పంటల సాగులో రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడేందుకు ప్రభుత్వం రాయితీపై వర్మీకంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తోంది. ప్రధానంగా ఆకుకూరలు, పండ్లు, కూరగాయల పంటలలో రసాయనాల వాడకం తగ్గించడం ద్వారా ప్రజలకు మేలైన కూరగాయలు అందేలా చేయాలని చూస్తున్నారు. ఈ విషయాన్ని వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం ఉద్యాన పంటలు సాగులో కంపోస్టు ఎరువుల వాడకాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ముందుగా ఉద్యాన పంటలు సాగు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన రైతులకు రాయితీపై వర్మికంపోస్టు యూనిట్లను మంజూరు చేస్తున్నట్లు ఉద్యానశాఖ అధికారులు తెలిపారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మత్స్యకారుల్లో పెరిగిన భరోసా

ఫలితాలు ఇస్తున్న చేపపిల్లల పెంపకం
సిఎం కెసిఆర్ ప్రోత్సాహంతో ఆర్థిక చేయూత

హైదరాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): ఉమ్మడి పాలనలో తెలంగాణలో మత్స్యపరిశ్రమ అభివృద్ధికి ఎలాంటి కృషి జరగలేదని మత్స్య పారిశ్రామిక సంఘం నేతలే అంటున్నారని, ప్రభుత్వ ప్రోత్సాహమే ఇందుకు నిదర్శనమని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా ఉచితంగా చేపపిల్లను అందించడం జరిగిందన్నారు. అనేక చెరువుల్లో ఉచితంగా చేప విత్తానలు వదిలామని అన్నారు. ఇటీవల వారు వీటితో ఎంతగానో లబ్ది పొందారని అన్నారు. ఆధునిక పద్ధతిలో చేపలను పెంచేందుకు వీలుగా కేజ్ కల్చర్ సాగును అందుబాటులోకి తీసుకరావడం జరిగిందన్నారు. జిల్లాల్లో మున్ముందు చేపల ఉత్పత్తి మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇంతకాలం దళారుల ప్రమేయంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కార్మికుల కుటుంబాలలో తెలంగాణ ప్రభుత్వం నూతన సంవత్సరం వేళ కొత్త కాంతులు నింపిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని కార్మికులు ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మత్స్య పరిశ్రమకు వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో మరిన్ని నిధులను పెంచుతామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం గుర్తుంచుకోవాలని తెలిపారు. ప్రమాదవశాత్తు కార్మికుడు చనిపోతే ఇచ్చే బీమా పరిహారం రూ 6లక్షలకు పెంచుతామని చెప్పడం భరోసా కల్పించిందని పేర్కొన్నారు. మఖ్యమంత్రికి మత్స్యకార్మికులు ఎప్పటికి రుణపడి ఉంటారన్నారు. 50 ఏళ్లపైబడిన కార్మికులకు పింఛన్, పక్కా ఇళ్లు, కార్మికుల పిల్లలకు ఉచిత విద్య సౌకర్యం కల్పించే విధంగా చూడాలని కోరారు. ఎన్నో వ్యయ ప్రయాలసాలకు ఓర్చి మత్స్యవృత్తిని కాపాడుకుంటూ వస్తున్న కార్మికులకు టీఆర్ఎస్ ప్రభుత్వం భరోసా ఇవ్వడం పట్ల కార్మికుల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయ తన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్నో బృహత్తరమైన పథకాలు ప్రవేశపెట్టి ఏ ప్రభుత్వమూ ఎన్నడూ చేయని అభివృద్ధిని సిఎం కెసిఆర్ చేసి చూపుతున్నారని తలసాని వివరించారు. ఒక వైపు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, నిరుపేదలకు భూములు, రైతుల పంటలకు రూ.10 వేలు, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. ఇది చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనేక సంక్షేమకార్యక్రమాల్లో దళితులకు పెద్దపీట వేస్తూ వారికి సహకారం అందిస్తున్నామని అన్నారు. త ప్రభుత్వాల కాలంలో 50 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేసేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి అందించాలనే లక్ష్యంతో సబ్సిడీని 80 శాతానికి పెంచారని గుర్తుచేశారు. ఇకపోతే హరితహారంతో తెలంగాణ పచ్చగా మారనుందన్నారు. ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలన్నారు.

కరోనా వైరస్ నివారణకు మాస్క్ శ్రీరామరక్ష...!!

-24 వార్డుల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాస్క్‌ల పంపిణీ...

వేములవాడ,జూన్ 20(నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్యుడ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 24 వార్డులో బిపి ,షుగర్ ఉన్న వృద్ధులకు ఆ వార్డు కౌన్సిలర్ అన్నారం ఉమారాణి శ్రీనివాస్ శనివారం మాస్క్‌లను పంపిణీ చేశారు సంఘ అధ్యక్షురాలు రామతీర్థపు మాధవి రాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం కౌన్సిలర్ అన్నారం ఉమారాణి మాధవి మాట్లాడుతూకరోనా వ్యాధి వ్యాప్తి చెందకుండా ఉండడం కోసం ప్రజలు అవసరం మేరకే బయటకు రావాలని తప్పనిసరిగా మాస్క్ ధరించాలని, శానిటైజర్ లు వాడాలని తప్పనిసరిగా సామాజిక దూరాన్ని పాటించాలని కోరారు. కరోనా వైరస్ చిన్న పిల్లలకు, వృద్ధులకు త్వరగా వచ్చే అవకాశం ఉన్నందున వారు అవసరం మేరకు మాత్రమే బయటకు రావాలని, లేనిపోని అపోహలను నమ్మి భయపడకూడదన్నారు. ముఖ్యమంత్రి కె.సి.ఆర్ కరోనా నివారణ కోసం అవసరమైన అన్ని కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. . ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కరోనా ప్రభావం పెరుగుతున్నది బీ కేర్ ఫుల్: కిరణ్‌బేడీ

న్యూఢిల్లీ, జూన్ 20: దేశంలో కరోనా మహమ్మారి రోజురోజుకు పెరిగిపోతుండటంపై పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ ఆందోళన వ్యక్తం చేశారు. అతి తక్కవ జనాభా కలిగిన పుదుచ్చేరి లాంటి ప్రాంతాల్లోనే రోజుకు 30కి తగ్గకుండా కొత్త కేసులు నమోదవుతున్నాయని కిరణ్‌బేడీ చెప్పారు. పోలీసులు, వైద్య సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది కూడా కరోనా మహమ్మారి బారినపడుతున్నారని, ఇక మనలను ఎవరు కాపాడుతారని ఆమె ప్రశ్నించారు.

ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించడం కంటే తరుణోపాయం మరోటి లేదని కిరణ్‌బేడీ చెప్పారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా కరోనా కబలిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరం ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించడం ద్వారా మన జీవితాలను, జీవన విధానాన్ని కాపాడుకోవచ్చని కిరణ్‌బేడీ చెప్పారు.

కల్నల్ సంతోష్‌బాబు అస్తికల నిమజ్జనం

కృష్ణా,మూసి సంగమంలో కలిపిన కుటుంబ సభ్యులు

నల్గొండ,జూన్20(ఆర్ఎన్ఎ): చైనా జవాన్ల మూక దాడిలో వీరత్వం పొందిన కల్నల్ సంతోష్ బాబు అస్తికలను కుటుంబ సభ్యులు శనివారం నిమజ్జనం చేశారు. నల్గొండ జిల్లా వాడపల్లి వద్ద కృష్ణ, మూసి నదుల సంగమంలో తండ్రి ఉపేందర్, భార్య సంతోషి, కుటుంబ సభ్యులు నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సంతోష్ బాబు అస్తికలుంచిన వాహనం దామరచర్ల గ్రామానికి చేరుకోగానే గ్రామస్తులు ఆ వాహనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. కల్నల్ సంతోష్‌బాబు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు.తమ కుటుంబానికి అండగా ఉంటామని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం భరోసానిచ్చిందని కర్నల్ సంతోష్‌బాబు భార్య సంతోషి చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా ఇంటికి వచ్చి సాయం అందిస్తాననడం గొప్ప విషయమని కొనియాడారు. సంతోష్‌ను ఎవరూ తిరిగి తీసుకురాలేరని పేర్కొన్న ఆమె.. తన భర్త నూరిపోసిన ధైర్యం, ప్రభుత్వం ఇస్తున్న స్ఫూర్తితో మిలిటరీ సంబంధిత కార్యక్రమాలు చేపట్టాలని ఉన్నట్టు తెలిపారు. అమరుల కుటుంబాలన్నింటికీ సాయం చేయాలని సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం .. ఆయన విశాల హృదయానికి తార్కాణమని ఆమె ప్రశంసించారు. సరిహద్దుల్లో రెచ్చిపోతున్న చైనాకు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం చెప్పాలని సంతోషి డిమాండ్‌చేశారు. దేశంలో చైనా వస్తువులను బహిష్కరించాలని కోరారు. అలాగే తన భర్త ఆశయాల మేరకు ప్రజలతో కలసి పోరాడుతానని ప్రకటించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మా అబ్బాయి త్యాగాన్ని గుర్తించారని, నా కుమారుడు వీర మరణం పొందిన వెంటనే ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తున్నందుకు ధన్యవాదాలు అని తల్లి మంజుల అన్నారు. కడుపుకోత ఉన్నా నా కుమారుడు దేశం కోసం ప్రాణాలు అర్పించినందుకు గర్వంగా ఉన్నదన్నారు. సాయం ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు హృదయపూర్వక తండ్రి ఉపేందర్ ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో మంత్రి జగదీశ్‌రెడ్డి అంతా తానై మా కుటుంబసభ్యుడిలా అంత్యక్రియలు ముగిసే వరకు వెన్నంటి ఉన్నారని అన్నారు. అమరుడైన కర్నల్ సంతోష్‌బాబు తల్లిదండ్రులు ఉపేందర్, మంజులతోపాటు భార్య సంతోషిని చినజీయర్ స్వామి ఫోన్ ద్వారా శుక్రవారం పరామర్శించారు. దేశం గర్వించేలా ప్రాణాలు అర్పించడం చాలా గొప్ప విషయమన్నారు.

రాత్రి 10గంటల నుంచి చార్‌ధామ్ ఆలయాల మూసివేత

డెహ్రాడూన్,జూన్ 20 : సూర్యగ్రహణం కారణంగా ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని అన్ని చార్‌ధామ్ ఆలయాలను (బద్రీనాథ్, కేదరీనాథ్, గంగోత్రి, యుమునోత్రి) శనివారం రాత్రి 10గంటల నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు మూసివేసున్నట్లు అధికారులు తెలిపారు. రేపు సూర్యగ్రహణం అయినప్పటికీ సూతకం 12గంటల ముందుగానే వస్తుందని, ఇది రాత్రి 10గంటల 25నిమిషాల నుంచి ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట 53నిమిషాల వరకు ఉంటుందని బద్రీనాథ్ ధామం అధ్యక్షుడు భువనచంద్ర యూనియల్ తెలిపారు.ఆదివారం 2గంటల తరువాత ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఇదే మొదటి సూర్యగ్రహణమని, చంద్రుడు పూర్తిగా సూర్యుడిని కప్పేసి గరిష్ఠ గ్రహణ సమయంలో ఓ అగ్ని వలయం మాదిరి ఏర్పడుతుందని తెలిపారు. రేపు సూర్యుడు భూమధ్యరేఖకు, కర్కటరేఖకు మధ్యగా రానుండడంతో ఈ అద్భుతం ఆవిష్కృతమవనుందని బద్రీనాథ్ పూజారి భాస్కర్ దిమ్రి తెలిపారు. 1995 అక్టోబర్ 24న పూర్తిస్థాయి సూర్యగ్రహణం ఏర్ప డిందని, మరోసారి అలాంటిదే ఆదివారం ఏర్పడనుందని ఆయన పేర్కొన్నారు.

గాల్వాన్‌పై మోడీ నిజాలు చెప్పాలి

చైనా బలగాలు చొరబడకపోతే సైనికులు ఎలా చనిపోయారు
కాంగ్రెస్ నేత చిదంబరం ప్రశ్న
చైనా వస్తువుల నిషేధం సాధ్యం కాదని వెల్లడి

న్యూఢిల్లీ,జూన్20(ఆర్ఎన్ఎ): చైనా బలగాలు మన భూభాగంలోకి చొరబడకపోతే మన సైనికులు ఎక్కడ చనిపోయారో చెప్పాలని,అఖిలపక్ష సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి చిదంబరం ధ్వజమెత్తారు. భారత నరిహద్దుల్లోకి ఎవ్వరూ చొరబడలేదన్న మోదీ వ్యాఖ్యలపై ఆయన విరుచుకుపడ్డారు. ఈ మేరకు శనివారం చిదంబరం స్పందిస్తూ.. 'మోదీ వ్యాఖ్యలు ఇంతకముదు ఆర్మీ చీఫ్, రక్షణ, విదేశాంగ శాఖ మంత్రులు చేసిన ప్రకటనలకు విరుద్ధంగా ఉన్నాయి. ప్రధాని వ్యాఖ్యలు ప్రతి ఒక్కరినీ కలవరపరిచాయి. మే 5,6న చైనా బలగాలు మన భూభాగంలోకి ప్రవేశించకపోతే, మన సైనికులు ఎక్కడ గాయపడ్డారు, ఎందుకు అమరులయ్యారని ప్రశ్నించారు. కాగా భారత భూభాగంలో ఎవరూ ప్రవేశించలేదని శుక్రవారం ప్రధానమంత్రి స్పష్టం చేసిన విషయం తెలిసిందే. భారత్ వైపు కన్నెత్తి చూసిన వారికి సైనికులు గుణపాఠం నేర్పారని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా ఈ నెల 16న గల్వాన్ లోయలో చైనా– భారత్ బలగాల మధ్య చోటుచేసుకున్న ఘర్షణలో 20 మంది భారత జవాన్లు అమరులయ్యారు. ఇక ఇదే విషయంపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కూడా ప్రధాని వ్యాఖ్యలపై ప్రశ్నలు సంధించారు. చైనా దురాక్రమణకు తలొగ్గిన ప్రధాన భారత భూభాగాన్ని చైనాకు అప్పగించారని ఆరోపించారు. ఒకవేళ ఆ భూభాగం చైనా వారిది అయితే భారత జవాన్లు ఎందుకు మరణించారని ప్రధానిని ప్రశ్నించారు. ఇకపోతే ఇటీవల గల్వాన్ లోయలో భారత్–చైనా సైనికుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణల నేపథ్యంలో దేశంలో చైనా వ్యతిరేక నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లో చైనా జెండాలు, చైనా అధ్యక్షుడి ÷÷–లక్సిలను తగులబెడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో చైనా ఉత్పత్తులను కాల్చివేస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన ప్రముఖులు కూడా చైనా ఉత్పత్తులను బహిష్కరించి ఆ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీయాలని ప్రజలకు పిలుపునిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం మాత్రం అందరికంటే భిన్నంగా స్పందించారు. చైనా ఉత్పత్తులను బహిష్కరించడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. మనం తప్పక స్వయం సమృద్ధి సాధించాలని, అదే సమయంలో ఇతర ప్రపంచంతో సంబంధాలు తెగిపోకుండా చూసుకోవాలని ఆయన సూచించారు. భారత్ చైనా ఉత్పత్తులను బహిష్కరించకుండా గ్లోబల్ సప్లయ్ చెయిన్‌లో భాగస్వామిగా కొనసాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. చైనా ప్రపంచ వాణిజ్యంతో పోల్చితే ఆ దేశానికి భారత్‌తో వాణిజ్యం ఏపాటిదని చిదంబరం ప్రశ్నించారు. కాబట్టి దేశంలో చైనా ఉత్పత్తులను బహిష్కరించినంత మాత్రాన ఆ దేశ ఆర్థికవ్యవస్థకు కలిగే నష్టం పెద్దగా ఏమీ ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలాంటి చిన్నచిన్న అంశాలను లేవనెత్తి సమయాన్ని వృథా చేయకుండా దేశభద్రత లాంటి ఇతర అంశాల గురించి చర్చ జరుగాల్సిన అవసరం ఉందని చిదంబరం చెప్పారు.

జూన్21 న అంతర్జాతీయ యోగ దినోత్సవంను విజయవంతం చేయండి

వేములవాడ,జూన్ 20(నేటినిజం ప్రతినిధి):దేశ ప్రధాని నరేంద్రమోదీ 5 సంవత్సరాల క్రితము యోగ క్రీడను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేయడం ఆనందాయకమని జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేనిబాలు ఒక ప్రకటన ద్వారా తెలపడం అయినది ప్రతి జూన్ 21తేదీనమన భారతీయులుయోగ దినోత్సవం రోజున అందరూ పాల్గొని విజయవంతం చేయాలని బాలు పిలుపునివ్వడం జరిగింది జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో యువత ప్రత్యేకంగా యోగ విద్య గురించి కాలేజ్ విద్యా ర్థులకు అవగాహన కల్పిచాలని ప్రతి పాఠశాలలో విద్యార్థులు ప్రతి రోజు యోగ చేయాలని బాలు అన్నారు ఈ రోజుల్లో గ్రామాల్లోని యువత చెడు అలవాట్లకు బానిసై తమ జీవితాలను వృధా చేసుకుంటున్నారని తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని యోగ వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం వారు యోగ క్రీడ ను విద్యార్థుల కోసం తప్పనిసరి పాఠ్యపుస్తకాల లోచేర్చాలనిసోమినేని బాలు కోరారు.

ఏ.ఆర్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం

వేములవాడ,జూన్ 20(నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించిన సతయానారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయంగా 1995 బ్యాచ్ కానిస్టేబుళ్లు అందరూ మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎ. ఆర్ సిబ్బంది తమవంతు సహాయంగా ఒక లక్ష రూపాయలను శనివారం అందజేశారు. ఇటీవల సత్యనారాయణ అనారోగ్యంతో మృతిచెందగా నిరుపేద కుటుంబానికి చెందిన అతని కుటుంబ సభ్యులకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆర్.ఐ అడ్మిన్ సంపత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావ